RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి


2లో

## ప్రపంచ ఉద్యమంగా యోగా

వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా శాంతికి మంత్రం

అభ్యాసం ఒక రోజుకు పరిమితం కాకూడదు

అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని ఉద్ఘాటన


కోల్‌కతాలో ఆసనాలు వేసిన మోదీ

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర మంత్రులు, ఆయా రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, వివిధ వర్గాలవారు, దౌత్యవేత్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కోల్‌కతా కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ- వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికే కాకుండా ప్రపంచ శాంతికి ఉత్ప్రేరకంగా యోగా నిలుస్తుందని చెప్పారు. 'ప్రాచీన భారతీయ అభ్యాసమైన యోగావల్ల శారీరక ఆరోగ్యానికి మించిన ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. పనిని, పోషకాహారాన్ని, నిద్రను మనం సమతుల్యం చేసుకోవాలి.

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :278 సోమవారం 22 జూన్ 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in

# ఢిల్లీ మే సవాల్

## రెండు రోజులు అక్కడే సీఎం రేవంత్‌రెడ్డి మకాం



రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటు చేయించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రేవంత్ లేఖ



హైదరాబాద్: ఎన్సీపీ(ఎస్పీ) నేత శరద్‌పవార్ మనవరాలు, ఎంపీ సుప్రియా సులే కుమార్తె వివాహ రిసెప్షన్‌కు శనివారం ముంబయి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆదివారం దిల్లీ వెళ్లనున్నారు.
సోమ,మంగళవారాలు అక్కడే ఉండి పలు అంశాలపై కేంద్ర మంత్రులను కలవనున్నారు. ఇందులో భాగంగా మెట్రోకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్(ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణం, రెండోదశ గురించి చర్చించేందుకు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా లేఖ రాశారు. 22, 23 తేదీల్లో సమయమిస్తే ఇద్దరం కలిసి వెళ్లి హైదరాబాద్, తెలంగాణకు అతి ముఖ్యమైన ఈ రెండు అంశాల గురించి చర్చిద్దామని, సమయం ఖరారు చేయించాలని విజ్ఞప్తి చేశారు. మెట్రో అంశంలో మీ జోక్యాన్ని కోరుతూ అన్ని వివరాలతో 16న లేఖ రాశానని, సమావేశం ఏర్పాటు చేయిస్తే అవసరమైన రికార్డులు, వాస్తవాలు సమర్పిస్తానని సీఎం తాజా లేఖలో చెప్పారు. అన్ని ఒప్పందాలు, అనుబంధ డాక్యుమెంట్లను కూడా తనతో పాటు తీసుకొస్తున్నానని పేర్కొన్నారు.




## ప్రశాంతంగా
# నీట్ రీ-ఎగ్జామ్

### రాష్ట్రంలో 89.09 శాతం అభ్యర్థులు హాజరు

### రంగారెడ్డి జిల్లాలో ఓ అభ్యర్థిపై మాల్‌ప్రాక్టీస్ కేసు

హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఆదివారం 'నీట్' రీ-ఎగ్జామ్ ప్రశాంతంగా జరిగింది. రాష్ట్రంలో 89.09 శాతం అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. మే 3న జరిగిన పరీక్షతో పోలిస్తే ఈసారి 8.55 శాతం హాజరు తగ్గడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా 24 పట్టణాల్లోని 208 కేంద్రాల్లో నీట్ నిర్వహించారు. మొత్తం 73,059 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 65,087 మంది హాజరయ్యారు. పలువురు విద్యార్థులు కొద్ది ఆలస్యంతో పరీక్ష కేంద్రాలకు చేరుకుని.. అనుమతించాలంటూ సిబ్బందిని ప్రాధేయపడి నిరాశతో వెనుదిరిగారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్ డైరెక్టర్ కార్యాలయంలో రాష్ట్రంలోని అన్ని పరీక్ష కేంద్రాలతో అనుసంధానం చేసిన నీట్ - యూజీ 2026 కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సారి ప్రశ్నపత్రం కఠినమే! మే 3న జరిగిన పరీక్షతో పోల్చుకుంటే ఆదివారం జరిగిన రీ-ఎగ్జామ్ ప్రశ్న పత్రంలోని ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో స్కోరింగ్ చేసే అవకాశం తక్కువగా ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.






## నాపై కుట్ర చేయాల్సిన అవసరం పార్టీలో ఎవరికీ లేదు

## రాహుల్ అపాయింట్‌మెంట్ ఇప్పిస్తే గ్యారంటీలపై వినతులిస్తాం




హైడ్రా, మూసీ మాటున రాష్ట్ర ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలనకు చరమగీతం పాడడానికి తెలంగాణ ప్రజలు సమాయత్తం కావాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ఆందోళన వద్దు.. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే

### రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యువల్ సీఎం
### భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా

శంషాబాద్: రాజేంద్రనగర్ నియోజకవర్గం భారాస ఇన్‌ఛార్జి పి.కార్తీక్‌రెడ్డి అధ్యక్షతన శంషాబాద్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో ఇళ్లు కోల్పోయే వారు ఆందోళన చెందవద్దని, రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని, రెన్యువల్ సీఎం అని ఎద్దేవా చేశారు. "ఈ నెల 25 నుంచి ప్రారంభమవుతున్న సర్ (ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) సర్వేలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి. అర్హులైన వారివి ఒక్క ఓటు కూడా చేజారొద్దు. అక్టోబరు 1న తుది ఓటరు జాబితా విడుదల చేసే వరకు నాయకులు, ఓటర్లు అప్రమత్తంగా ఉండాల"ని దిశానిర్దేశం చేశారు.పారిశ్రామికవేత్తలను తుపాకులతో బెదిరిస్తున్నారు.. "రాజేంద్రనగర్‌లోని 580 బూత్‌లలో ప్రణాళికాబద్ధంగా పనులు చేయండి. ఈగోలు వదిలేసి పోలింగ్ బూత్‌స్థాయిలో సమన్వయంతో యుద్ధం చేయాలి. లేకపోతే ఎంత పెద్ద నాయకులైనా వృథా. దండం పెట్టి చెబుతున్నా.. నేల విడిచి సాము చేయొద్దు. పార్టీకి నష్టం జరుగుతుంది. ఈ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో పారిశ్రామికవేత్తల తలలపై తుపాకులు పెట్టి డబ్బులు ఇస్తావా.. చస్తావా అంటూ కొందరు బెదిరిస్తున్నారు. ఇలాంటి దౌర్జన్యాలు సీఎం కార్యాలయానికి సమీపంలోనే జరుగుతుండడం విచారకరం. రాజధానిలో రియల్ ఎస్టేట్ పూర్తిగా దెబ్బతింది. కేసీఆర్ పాలనలో ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న 2.50 లక్షల మంది పేదలకు జీవో 58, 59లకు లోబడి పట్టాలిచ్చాం. ఇప్పుడు రేవంత్ సర్కారు పేదల ఇళ్లు కూల్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. రైతులకు ధాన్యం సంచులు కూడా ఇవ్వలేని దయనీయ స్థితిలో పాలన కొనసాగుతోంది" అని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ రాజేంద్రనగర్‌లోని హనుమాన్ బస్తీని సందర్శించారు.



## జీరాంజీపై ఇతర రాష్ట్రాలతో కలిసి పోరాడతాం

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం జులై 1 నుంచి అమలు చేయనున్న జీరాంజీకి వ్యతిరేకంగా భాజపాయేతర పార్టీలు పాలించే రాష్ట్రాలతో కలిసి ఉమ్మడిగా పోరాడాలని రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. అవసరమైతే అన్ని రాష్ట్రాలు కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశాన్ని కూడా పరిశీలించాలని అభిప్రాయపడింది. పథకంపై ప్రభుత్వానికి సమగ్ర సిఫార్సులు అందించేందుకు అంశాలవారీగా అధ్యయనం కొనసాగించాలని గ్రామీణ సంక్షేమం, ఉపాధి భద్రత, రాష్ట్రాల హక్కుల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని తుది నివేదిక రూపొందించాలని తీర్మానించింది. ఆదివారం పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘ సమావేశం జరిగింది. పంచాయతీరాజ్, వ్యవసాయ, కార్మికశాఖల మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్, కమిషనర్ దివ్యా దేవరాజన్, ప్రత్యేక కమిషనర్ లక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త చట్టం వల్ల గ్రామీణుల ఉపాధి, స్థానిక సంస్థలు, వ్యవసాయ రంగంపై కలిగే ప్రభావాలపై చర్చించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలు, కూలీల జీవనోపాధిపై చట్టం ప్రభావం వంటి అంశాల గురించి అధికారులు వివరించారు. కొత్త చట్టంలో ప్రతిపాదించిన 60 రోజుల ఉపాధి విరామం అమలు సాధ్యం కాదని మంత్రులు అన్నారు. దీనివల్ల కూలీలకు ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు కూలి రేట్లపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాలను సంప్రదించకుండా కేంద్ర ప్రభుత్వం 40% నిధుల భారాన్ని మోపడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలతో పాటు భాజపాయేతర పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలతోనూ సంప్రదింపులు జరపాలని సమావేశం నిర్ణయించింది.

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసిన రేవంత్ సర్కార్

**శంకర్‌పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి**

**శంకర్‌పల్లి: జూన్ 21: (మన సాక్షి):**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలన్నీ మోసపూరితమైనవేనని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైనా ఎరువులు, విత్తనాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. యూరియా, ఇతర ఎరువులను యాప్ లో బుకింగ్ చేసుకోవాలంటూ కొత్త నాటకానికి తెరలేపిందని విమర్శించారు. సామాన్య రైతులకు యూరియా బుకింగ్ చేసుకోవడం చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. ఎరువులు, యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. డిజిటల్ విధానాల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే రైతు సేవా కేం ద్రాలు, సొసైటీల ద్వారా నేరుగా యూరియా, ఇతర ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ సకాలంలో రైతుబంధు ఇచ్చి రైతులకు అండగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పాలనలో పెట్టుబడి సాయం అందక రైతులు వడ్డీ వ్యాపారుల దగ్గర చేతులు చాచాల్సిన పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే రైతులకు యూరియా, నాణ్యమైన విత్తనాలు, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్
కమిటీ చైర్మన్ లు మాణిక్ రెడ్డి, రాజు నాయక్, బుచ్చిరెడ్డి, మహాలింగాపురం సర్పంచ్ రాఘవేదర్ రెడ్డి , కౌన్సిలర్ లు బానూరి కృష్ణ, ప్రశాంత్, న్యాయవాది ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వాసుదేవ్ కన్నా , మాజీ సర్పంచులు శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రాజ్ కుమార్, బుల్కాపూర్ జులకంటి మహేందర్ రెడ్డి, రాఘవేందర్, గోవర్ధన్ యాదవ్, రవీందర్ రెడ్డి రుద్రారం, జాఫర్, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ కు బిఆర్ఎస్ నివాళులు

**శంకర్‌పల్లి: జూన్ 21: (మన సాక్షి):**



ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఎల్బీనగర్ చౌరస్తాలోని జయశంకర్ విగ్రహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ మాట్లాడుతూ జయశంకర్ సార్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమం కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రామ్ నరసింహా గౌడ్, తెలంగాణ విశ్వకర్మ రక్షణ సేన అధ్యక్షుడు సల్వాచారి, వినయ్ కుమార్, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం





**మిర్యాలగూడ, జూన్ 21, మన సాక్షి :**



మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్‌లో నిర్వహించిన చైర్మన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. అనంతరం పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ అరేనా వేదికగా నల్గొండ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోనెక్స్-సన్‌రైజ్ 12వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026 ముగింపు కార్యక్రమంలో పాల్గొని వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మిర్యాలగూడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలు, పాల్గొన్న ప్రతి క్రీడాకారుడిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో డిసిసి కార్యదర్శి చిలుకూరి బాలు, కాంగ్రెస్ నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# వినాయక పార్కులో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు.

**కూకట్ పల్లి, జూన్ 21(మన సాక్షి ):**



కూకట్ పల్లి వివేకానంద నగర్ వినాయక పార్కు వద్ద ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. కాలనీ వాసులు సీనియర్ సిటిజన్స్ యోగ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురూజీ జగదీశ్వర్ మాట్లాడుతూ యోగా తో ప్రశాంతత తో పాటు పాజిటివ్ ఎనర్జీని ఇస్తుందని, యోగ తో శారీరక సమస్యలకు చెక్ పెట్టవచ్చు అని అన్నారు..పిల్లలకు,పెద్దలు రోజు కొంత సమయం కేటాయించాలని అన్నారు. అనంతరం యోగ సాధకులకు రాగిజావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగ ఫౌండర్ జవహార్,గోపిరెడ్డి, రాజు,పుల్లయ్య,డి వి రెడ్డి, కాలనీవాసులు,మహిళలు, యువత,తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రామసముద్రం జూన్ 21 మనసాక్షి**



రాజంపేట పట్టణం యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.
ఆదివారం రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన యోగంధ్ర కార్యక్రమానికి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ప్రశాంతత జీవన సాధ్యమవుతుందని జగన్ మోహన్ రాజు గారు తెలియజేశారు.
అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ ఆనందంగా ఉండాలని,అంతేకాకుండా యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు పార్టీ ముఖ్య నాయకులు మున్సిపల్ సిబ్బంది మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**కంగ్టి, జూన్ 21, మన సాక్షి :-**




ప్రతిరోజు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుం దని ప్రధానోపాధ్యా యులు వెంకటేష్ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా తడ్కల్ సిపిఎస్ పాఠశాల ఆవరణలో విద్యార్థులు తప్పనిసరిగా యోగా చేయాలని సూచిస్తూ, యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపు నిచ్చారు. తల్లిదండ్రులు పిల్లలను సెల్ ఫోన్లకు దూరం చేసి యోగా అలవాటు చేయాలని సూచించారు. ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని అన్నారు. యోగా చేయడం వల్ల రోగాలు దరిచేరవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమోద్ చారి, శ్రీనివాస్, అశ్విని, అనిల్, శ్రీవాణి, విద్యార్థులు ఉన్నారు.

# రాహుల్ అపాయింట్‌మెంట్ ఇప్పిస్తే గ్యారంటీలపై వినతులిస్తాం



హైదరాబాద్: రాష్ట్రంలో నెరవేరని కాంగ్రెస్ గ్యారంటీలు, హామీలపై వినతిపత్రం సమర్పించేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో అపాయింట్‌మెంట్ ఇప్పించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు సీఎంకు ఆయన ఆదివారం బహిరంగ లేఖ రాశారు. “2023 శాసనసభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, ప్రియాంకాగాంధీ ఇచ్చిన హామీలు, గ్యారంటీలు నమ్మి.. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారు. కానీ మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా.. మహిళలు, రైతులు, విద్యార్థులు, యువత, వృద్ధులు, వ్యవసాయ కార్మికులు, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదు. మహిళలకు రూ.2,500 అందడంలేదు. రైతు భరోసా కింద రూ.15 వేలు రావడం లేదు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. విద్యా భరోసా కింద ఇస్తామన్న రూ.5 లక్షల సహాయం ఇంకా కార్యరూపం దాల్చలేదు. రాహుల్‌గాంధీ పదేపదే నిరుద్యోగులకు ఇచ్చిన హామీ.. నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అమలు కావడం లేదు. వృద్ధులు రూ.4 వేల పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు. వీటన్నిటినీ నేరుగా రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లేందుకు త్వరగా అపాయింట్‌మెంట్ ఖరారు చేయాలి” అని రామచందర్‌రావు ఆ లేఖలో పేర్కొన్నారు.

# ప్రపంచ ఉద్యమంగా యోగా



కోల్‌కతా: యోగా అనేది ప్రపంచ ఉద్యమమని, అది దేశాల.. సాంస్కృతిక సరిహద్దులను అధిగమిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేవలం ఒక్క రోజుకో, ఒక్క కార్యక్రమానికో పరిమితం చేయకుండా యోగాభ్యాసాన్ని దైనందిన జీవనంలో భాగంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. జూన్ 21 అంటే సుదీర్ఘ పగలు ఉండే రోజుగానే కాకుండా అతి పెద్ద సామాజిక వేడుక దినంగా మారిందని, దానికి యోగా కారణమని పేర్కొన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కోల్‌కతాలోని రెడ్‌రోడ్‌లో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోల్‌కతాతోపాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో, విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాల ఆధ్వర్యంలో భారీగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర మంత్రులు, ఆయా రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, వివిధ వర్గాలవారు, దౌత్యవేత్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కోల్‌కతా కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ– వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికే కాకుండా ప్రపంచ శాంతికి ఉత్ప్రేరకంగా యోగా నిలుస్తుందని చెప్పారు. ‘ప్రాచీన భారతీయ అభ్యాసమైన యోగావల్ల శారీరక ఆరోగ్యానికి మించిన ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. పనిని, పోషకాహారాన్ని, నిద్రను మనం సమతుల్యం చేసుకోవాలి. ఆధునిక జీవనశైలిలో దీనికి కొంత అవాంతరం వాటిల్లుతుంటుంది. ఏం చేయాలి.. ఏం చేయకూడదు.. జీవితాన్ని ఎలా సంతులనం చేసుకోవాలనేది యోగా మనకు చెబుతుంది. మన శరీరాన్ని ఎలా మలచుకోవాలో తెలిస్తే ఆరోగ్యం ఒక అలవాటుగా మారిపోతుంది. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఆత్మ చైతన్యాలకు యోగా ఉపయోగపడుతుంది. ఏం చేయకూడదనే చైతన్యం మనలో వచ్చినప్పుడు ప్రపంచ శాంతికీ అది దారులు తెరుస్తుంది. అందుకే మన జీవన విధానానికే కాకుండా ప్రపంచ భవితవ్యం మెరుగయ్యేందుకూ ఇది అవసరం. అందుకే జీవితకాలమంతా దీనిని మనం, మన కుటుంబాలు, భవిష్యతరాలు అభ్యసించాలి. ప్రజల్ని దగ్గర చేయడానికి యోగా దారి చూపిస్తుంది. శారీరకంగానే కాకుండా అన్నివిధాలా, అన్ని వయసుల వారికీ ఇది ప్రయోజనం కలిగిస్తుంది. మానవాళి ఐక్యతను ప్రోది చేస్తుంది’ అని ప్రధాని చెప్పారు. తెల్లని దుస్తుల్లో కార్యక్రమానికి హాజరైన మోదీ.. వేలమంది ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. 40 నిమిషాలపాటు కొనసాగిన కార్యక్రమంలో ఆయన ప్రజల మధ్యకు వెళ్లి వారు యోగాభ్యాసం చేస్తున్న తీరును స్వయంగా గమనించారు. కొందరు సరైన భంగిమలో ఆసనాలు చేసేలా ఆయన సహకారం అందించారు.

# నాపై కుట్ర చేయాల్సిన అవసరం పార్టీలో ఎవరికీ లేదు



హైదరాబాద్: రాజ్యసభ ఎన్నికల్లో తన నామినేషన్ తిరస్కరణకు గురయ్యేలా కాంగ్రెస్‌లో ఎలాంటి కుట్రా జరగలేదని ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టంచేశారు. పార్టీలో తనపై కుట్ర చేయాల్సిన అవసరం ఎవరికీ లేదన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి సచిన్ సావంత్‌లతో కలిసి ఆదివారం ఆమె గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. “మధ్యప్రదేశ్‌లో 3 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మెజార్టీ లేకపోయినా ఫౌల్ గేమ్ ప్లాన్‌తోనే భాజపా మూడో అభ్యర్థిని బరిలో దింపింది. డబ్బులు, బెదిరింపులతో మూడో స్థానం గెలవలేమని భాజపా చివర్లో గ్రహించింది. నా నామినేషన్ ఆమోదం విషయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఎలక్షన్ కమిషన్ భాజపాతో రాజీపడ్డాయి. ఆ కేసులో నాకు నోటీసిచ్చిన సమాచారం తెలంగాణలో ఎవరైనా ఎందుకు లీక్ చేస్తారు?. ఆర్ఓ భాజపాతో రాజీపడి నా నామినేషన్‌ను తిరస్కరించారు. నాపై కుట్ర చేశారనే వదంతులు నామినేషన్ తిరస్కరణకు ఒకరోజు ముందు నుంచే భాజపా ప్రచారం చేసింది. తెలంగాణలో ఎవరూ నా కోసం రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడం లేదు. ఎవరో నా కోసం రాజీనామా చేస్తున్నారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు. నా రాజకీయం మధ్యప్రదేశ్‌లో ఉంటుంది. ప్రస్తుతం పదవిలో ఉన్న రాజ్యసభ సభ్యుడిని రాజీనామా చేయించి ఆ స్థానం తీసుకునే అవసరం నాకు లేదు. నాపై క్రిమినల్ కేసులు లేవు. కేవలం నోటీసు ఇచ్చారు. నామినేషన్‌లో ఇలాంటి కేసుల వివరాలు తెలపాల్సిన అవసరం లేదు. ఆ కేసు నేను తెలంగాణ రాష్ట్రానికి ఏఐసీసీ ఇన్‌ఛార్జిగా వెళ్లకముందుదని ఆర్‌ఓకు చెప్పాను. కుంభం శివకుమార్‌పై వచ్చిన ఫిర్యాదు అంశం సీరియస్ అని గ్రహించే ఆయనకు ఎన్నికల్లో నారాయణపేట టికెట్ ఇవ్వలేదు. అయినా ఇప్పటివరకూ ఆ కేసులో ఏమీ రుజువుకాలేదు. ఒక వ్యక్తిపై అభియోగాలుంటే కుటుంబంలోని వారికి టికెట్ ఇవ్వకూడదని ఎక్కడా లేదు. నా నామినేషన్ తిరస్కరణ విషయంలో మేం ఒక్క నిమిషం కూడా నిరాశ చెందలేదు. భాజపా ఎలాంటి రాజకీయం చేసిందో దేశానికి చూపించాం. ఓటు చోరీ, సీటు చోరీ జరుగుతోందని రెండేళ్ల నుంచి రాహుల్ గాంధీ చెబుతున్నారు”

# తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.

**నారాయణపేట టౌన్, జూన్ 21 మనసాక్షి :-**

ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల విశ్వాసం,అభివృద్ధి, సంక్షేమం అనే సూత్రంతో పని చేసి నేడు ప్రపంచ నేతగా ఎదిగారని అవినీతి రహిత పాలన ఒక్క ప్రధాని నరేంద్రమోడీ కే సాధ్యమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. రాష్ట్రం ఒక్క అభివృద్ధి కానీ హామీలు అమలు చేయలేదని కేవలం కాంట్రాక్టులు కమిషన్లు దండుకోవడానికే మూడేళ్ల పాలన గడించి పోయిందని తెలంగాణలో రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం నారాయణపేటలో జిల్లా బిజెపి ఆధ్వర్యం లో నిర్వహించిన మేధావుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ ముందు దేశం తరువాత అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అలుపెరగక పని చేస్తూ 12 ఏళ్లుగా అతిపెద్ద ప్రజాస్వా మ్య దేశం అయిన భారత ప్రధానిగా రికార్డులు సృష్టిస్తూ కొనసా గుతున్నారని అన్నారు. గత ప్రభుత్వాల్లో అనేక స్కాములు జరిగాయని కేంద్ర మంత్రు లు, ఎమ్మెల్యేలు జైలు జీవితం గడిపారని అన్నారు. కానీ ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో నేడు ప్రతి పక్షాల తో సహా మీడియా కూడా తప్పు పట్టని స్వచ్ఛ మైన పాలన అందిస్తున్నారని అన్నారు. దేశ రక్షణకు ప్రాధాన్యమిస్తూ స్వదేశీ పరిజ్ఞానంతో మిస్సైల్స్ వరకు ఉత్పత్తి చేసి సత్తా చేస్తారని తెలిపారు. అలాగే ప్రధానంగా రోడ్లు అభివృద్ధి చెందితే ప్రజలు అన్ని రకాలుగా బాగుంటారని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి తీసుకు వచ్చిన సడక్ యోజన కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆధ్వ ర్యంలో రోజుకు దేశ వ్యాపా రంగా 35 కిలో మీటర్ల హైవే రోడ్లు పనులు సాగుతున్నాయని అన్నారు. అభివృద్ధి విషయానికి వస్తే స్వాతంత్రం వచ్చిన గత 70 ఏళ్లలో జరు గని అభివృద్ధి జరిగిందన్నా రు. ప్రజల సంక్షేమం విషయం లో ఉచిత పథకాలు అమలు చేయకుండా సబ్సిడీలు ఇస్తూ ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తున్నారని అన్నారు. కేవలం అధికారం కోసం ఉచిత హామీలు ఇస్తూ ఖజానా ఖాళీ చేశారని ఇండి యా కూటమి పార్టీలను విమర్శించారు. కాంగ్రెస్ దాని మిత్ర పక్షాలు దేశ విచ్ఛిన్నానికి పాటు పడుతు న్నాయని ఆరోపించారు.ఎస్ ఐ ఆర్ ను ఎందుకు వ్యతిరే కిస్తున్నారు.రోహింగ్యాలు,దొంగ ఓట్లు కాలని అందుకే ఎస్ ఐ ఆర్ ను వ్యతిరేకిస్తున్నామని ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.ఏ పార్టీ మతరాజకీయాలతో మనుగ డ సాధించలేవని అన్నారు. అదే సూత్రంతో ప్రధాని నరేంద్రమోడీ దేశం,అభివృద్ధి,సంక్షేమం స్ఫూర్తితో దేశాన్ని ముందుకు తీసుకొని పోతున్నారని అన్నారు. ప్రజలకు కావాల్సింది ఉచిత విద్య వైద్యం అన్నారు. వాటి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. కోవిడ్ సమయంలో అతి పెద్ద జనాభా ఉన్న భార తదేశంలో ప్రజలు కుప్పతెప్పలుగా చనిపోతారని వివిధ దేశాలు భావించాయ ని కానీ స్వదేశీ పరిజ్ఞానంతో కొవిడ్ వ్యాక్సిన్ తయారు చేసి దేశ ప్రజలను కాపాడు తూ ప్రపంచ దేశాలకు వ్యాక్సి న్ పంపి ఆదుకున్నారని అన్నారు. చరిత్రను మరు వద్దని మరిస్తే పతనం తప్ప దని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కి మేధావులు అండగా నిలవాలని కోరారు. సమావే శంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కొండయ్య,కే రతంగ్ పాండు రెడ్డి,పగుడాకుల శ్రీనివాసు లు,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడారు. సమావేశంలో ఓబిసి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామయ్య, సీనియర్ నాయకులు అమర్ దీక్షిత్ ,కే.శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్, బలరాం రెడ్డి,మాజీ కార్యదర్శి భాస్కర్ ,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్,వైఎస్ చైర్ పర్సన్ మంజుల జిల్లా,పట్టణ నాయకులు,ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సిమెంట్ అందజేత

**వెల్దండ జూన్ 21 మన సాక్షి:**



వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బారాస రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఆదివారం అజిలాపూర్ సర్పంచ్ సిద్దగోని రమేష్ గౌడ్ ద్వారా సిమెంటు బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గ్రామస్తులు అభినందించి, ఆయనకు అభినందనలు తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యేలా సహకరించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు అంజయ్య, శేఖర్, జంగయ్య, బాల్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# పేట కోర్టు ప్రాంగణంలో ఘనంగా యోగా దినోత్సవం.

**నారాయణపేట టౌన్, జూన్ 21 మనసాక్షి :-**



నారాయణపేట కోర్ట్ ప్రాంగణంలో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయశ్రీనివాసులు.

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయ ణపేట జిల్లా న్యాయస్థానం ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివా సులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భం గా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని మహిళలు తప్ప నిసరిగా యోగా సాధన చేయాలని సూచించారు. మహిళలకు శారీరక సమ స్యలు ఎక్కువగా ఉంటాయి యోగ శరీరానికి మనసుకు శాంతిని కలిగిస్తుందని అన్నా రు. అయితే యోగాలో ఫలితాలు తొందరగా రావు ఇది కొంత దీర్ఘకాలిక ప్రక్రియ ఓపికతో సాధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయిని అన్నా రు. యోగా చేయడం వల్ల రోగనిరోధక శక్తి, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకో వాలని, ఆరోగ్యం కోసం ప్రతిరోజూ యోగా చేయాలని పిలుపునిచ్చారు. నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించవచ్చని వివరించారు. ప్రతిరోజూ ఉదయం వేళ కొంత సమ యం కేటాయించి యోగా చేయడం వలన వ్యాధులు దరిచేరకుండా ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. తదుపరి యోగా మాస్టర్ ప్రవీణ్ కుమార్ చేత యోగ భంగి మలలో బాలాసనం, భుజంగాసనం, ధనురాసనం, సేతు బంధాసనం శవాసనం పలు యోగాసనాలు ప్రదర్శించా రు. తదుపరి యోగ మాస్టర్ చూపించిన వివిధ భంగిమ లను తెలిపినందుకు మాస్టర్ ని అభినందిస్తూ శాలువా తో సత్కారం చేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్, జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్, న్యాయవాదులు, యోగా మాస్టర్ ప్రవీణ్ కుమా ర్, కోర్ట్ సిబ్బంది పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వెల్దండ జూన్ 22 మన సాక్షి:**



మూడున్నర దశాబ్దాల పూర్వ విద్యార్థులు కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుకు వేదికయింది. 1988-89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఎస్ఎస్సీ పూర్తయిన 36 సంవత్సరాల తర్వాత విద్యార్థులు కలుసుకోవడం జరిగింది. తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో జరిగిన సంఘటనలను, గురువుల బోధనలు పాఠశాల రోజుల్లోని మదుర అనుభూతులను స్మరించుకున్నారు. కొందరు విద్యార్థులు తమ వృత్తి, ఉద్యోగ, కుటుంబ జీవిత విశేషాలను పంచుకున్నారు. ఆత్మీయ వాతావరణంలో కొనసాగిన ఈ సమావేశంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బాలయ్య, హంసనాథం, మోహన్ రెడ్డిలను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తోటి విద్యార్థులను శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. కాలం ఎంత మారినా పాఠశాల రోజుల స్నేహాలు అనుబంధాలు ఎప్పటికీ చెరిగిపోవన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి జ్ఞాపికలు అందజేశారు. సామూహికంగా దిగిన ఫోటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అందరూ కలిసి సామూహిక భోజనాలు చేసి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోటయ్య, రఘు, కృష్ణయ్య, నర్సిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, లక్ష్మయ్య, కొమ్ము రామస్వామి, రజిత ,ప్రమీల, వినోధ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ధర్మారం, జూన్,21: మన సాక్షి,**



ధర్మారం మండల కేంద్రంలోని సలంద్రి వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరిపారు, గత 12 సంవత్సరాలుగా మన భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి చొరవతో యోగా డేను ప్రతి సంవత్సరం ఈనెల 21న జరపడమనేది ప్రధానమంత్రి మోడీ కి, కీర్తి దక్కుతుందని కొనియాడారు, అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా సలందరి వాకర్ అసోసియేషన్ చేస్తున్నటువంటి సేవలు మరియు, నడువు నడిపించు, అనే కార్యక్రమాన్ని ప్రతిరోజు నడక ద్వారా మరియు యోగా ఫిట్నెస్ సేవలందిస్తున్న యోగా ట్రైనర్ అండ్ ఫిట్నెస్ కోచింగ్ ఇస్తున్నటువంటి ట్రైనర్స్, దేవి రాజలింగు, బొమ్మవరపు వేణుగోపాలరావు, మల్లేశం ద్వారా ప్రతి సంవత్సరం జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు, తెలంగాణ క్రీడా ప్రాంగణం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు,ఈ కార్యక్రమంలో సులందరి వాకర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి, దేవి రాజలింగం,

జిల్లా సభ్యులు, ద్యాగటి కొమరయ్య, చింతపండు నర్సింహం సార్, జైన రాజమౌళి,శ్రీనివాస్ గుంటుకూ, బొమ్మవరపు వేణుగోపాల్ రావు,సతీష్ సార్, బైకాని కుమార్, ఎలగందుల అశోక్, మామిడి శెట్టి శ్రీనివాస్, కేతిరెడ్డి జనార్దన్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, వన్నెల బాల్ రెడ్డి, భారత్ సెల్ పాయింట్ రవి, చెనెల్లిమల్లేశం, బొల్లం మల్లేశం, పెంచాల శ్రీధర్, వోద్నల శంకరయ్య, పులి విటల్, వాకర్స్ అండ్ యోగ, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా యోగాడే వేడుకలు



**ఆమనగల్లు,జూన్ 21 మనసాక్షి:**



12వ ఇంటర్నేషనల్ యోగ డే వేడుకలు ఆమనగల్లు పట్టణంలోని వివేక విద్యా భారతి హై స్కూల్ పాఠశాలలో గవర్నమెంట్ హోమియో ఆసుపత్రి ఆయుష్ స్థానిక ఎంఈఓ పాండు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డా పత్యా నాయక్ ,డా శ్రీకాంత్ మెడికల్ అధికారులు, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము,ఎర్రవోలు మహేష్, అనూష శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా,శ్రీకాంత్ యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ పతంజలి మహర్షి మానవాళికి ఉపయోగపడే విధంగా అష్టాంగ యోగా రూపంలో అందించారు.యోగా అంటే పతంజలి మహర్షి కేవలం శారీరక వ్యాయామంగా కాకుండా మనసు-ఆత్మ శుద్ధికి మార్గంగా చూపించారు అని తెలియజేశారు.ఎంఈఓ పాండు మాట్లాడుతూ యోగా సాధన వలన విద్యార్థుల్లో చురుకుదనం పెరుగుతుందని సర్వరోగ నివారిణి అని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ యోగా సాధన చేయడం వలన తరగతి గదుల్లో పాఠ్యాంశాల అవగాహన సులభంగా ఉంటుందని తెలియజేశారు. పాపిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి రోజూ యోగా సాధన చేసినట్లయితే హాస్పిటల్ కి వెళ్లే అవసరం ఉండదని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ గోలి శ్రీనివాసులు ప్రిన్సిపాల్ మహమూద్,యోగా గురూజీ ఉమాపతి గౌడ్,సురేష్, పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**శివంపేట జూన్ 21 మనసాక్షి**

రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని మెదక్ జిల్లా తెలంగాణ రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్క మల్ల మైసయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు సహకారంలో రైతు భరోసా వేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు రైతులకు సహకారంలో రైతు భరోసా వేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వము సహకారంలో రైతుల ఖాతాలో డబ్బులు వేస్తే రైతులకు ఎంతో పెట్టబడికి సహాయం అందుతుందని ఆయన అన్నారు వెంటనే రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు ఆయన వెంట జిల్లా రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్. నాయకులు రైతులు తదితరులు ఉన్నారు

# మహిళాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

**శివంపేట జూన్ 21 మన సాక్షి**



శివంపేట మండలంలోని పెద్ద గొట్టుముక్కల గ్రామంలో గ్రామ మహిళా సంఘం సభ్యురాలు చాకలి చంద్రకళ బ్యాంకు లీకేజీ నిధులతో స్టేషనరీ కిరాణా షాప్ ను ఏర్పాటు చేసిన షాపును సర్పంచ్ మోకాల నవీన్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ మహిళా సంఘాలు అభివృద్ధి పథకంలో నడిపించడానికి ప్రభుత్వాలు సహకారము ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏపిఎం పెంటా గౌడ్ సి సి యాదగిరి గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి సంతోష రేణుక సభ్యులు మహిళా సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ జూన్ 21 మన సాక్షి:**

వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కొప్పు మల్లేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బీఆర్ఎస్ గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 3 వేల రూపాయలను ఆ గ్రామ సర్పంచ్ సిద్దగోని రమేష్ గౌడ్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొప్పుల రవి గౌడ్, గోరంట్ల వెంకటయ్య, గోరేటి ఆంజనేయులు, గోరంట్ల రమేష్, కొప్పు శేఖర్, బొల్లంపల్లి అంజి, కొప్పు చంద్రయ్య శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అన్నప్రసాద వితరణ అభినందనీయం



సూర్యాపేట జూన్ 21 మనసాక్షి

పుట్టినరోజు సందర్భంగా ఆర్భాటాలకు వెళ్లకుండా పేద ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి, శ్రీశైల మల్లికార్జున సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, ప్రముఖ వ్యాపారవేత్త ఇమ్మడి సోమ నరసయ్య ను తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో ముందు ఉంటారని, ముఖ్యంగా ఆధ్యాత్మిక సామాజిక సేవ రంగంలో ఎన్నో సేవలు అందిస్తారని కొనియాడారు. ఆర్యవైశ్యులు ఏర్పాటుచేసిన స్వచ్ఛంద సంస్థలు బడుగు బలహీన వర్గాలకు సేవలందించాలన్నారు. సూర్యాపేటలో శ్రీ వాసవి సేవాసమితి స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, నాయకులు కలకోట లక్ష్మయ్య, మీలా వంశీ, వెంపటి శబరినాథ్, మంచాల శ్రీనివాస్, శ్రీరంగం రాము, యమ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



తుర్కపల్లి,జూన్ 21 మన సాక్షి -

కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలంలోని బిల్యానాయక్ తండా, మాదాపూర్, రుస్తాపూర్, రాంపూర్, తిరుమలాపూర్ గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు నిర్వహించారు. అనంతరం ములకలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సంక్రాంతి నాటికి కాలువల ద్వారా నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ నింపే బాధ్యత నాది. ప్రతి చెరువును జలకళతో నింపి ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే మా లక్ష్యం అని స్పష్టం చేశారు. రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పేద కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రతి సంక్షేమ పథకంలో వారికి ప్రత్యేక స్థానం కల్పిస్తోందన్నారు. గత పదేళ్లలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళా భవనాల నిర్మాణం, పేదల గృహావసరాలపై తగిన దృష్టి సారించలేదని విమర్శించారు. రైతులు, మహిళలు ఆత్మగౌరవంతో జీవించే సమాజ నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను
గ్రామ స్థాయికి
తీసుకెళ్లేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, సర్పంచులు రేణుక-వెంకటేష్ యాదవ్, రఘు, మోతీరాం నాయక్, సీత రాజు, బద్దు నాయక్, రాజారాం నాయక్, బులి వీరన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దానవత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు దేవరుప్పుల ఐలయ్య, గడ్డమీది నిఖిల్ గౌడ్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మమత, ఉప సర్పంచ్ లు శ్రీనివాస్, ఇస్మాయిల్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం

సూర్యాపేట జూన్ 21 మనసాక్షి



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ కే నరసింహ, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, నరసింహ చారి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచిం చారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలి

సైబరాబాద్ సీపీ డా. ఎం.రమేష్

శేరిలింగంపల్లి 21 జూన్ మన సాక్షి



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఆదివారం సీపీ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగ ఫర్ వెల్నెస్ , రెడీనెస్ ఓ రెసిలియన్స్ " అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు సుమారు 250 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ యోగా భారతీయ నాగరికత ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలు సమర్థవంతంగా పనిచేస్తాయని తెలిపారు. పోలీసు విధుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఏచల్ం మైండ్ , ఏ స్ట్రాంగ్ బాడీ , ఏసేఫర్ సొసైటీ అనే సందేశంతో ప్రతి పోలీసు అధికారి ఆరోగ్యవంతమైన శరీరం, ఏకాగ్రత కలిగిన మనస్సును పెంపొందించుకోవాలని సూచించారు. యోగా ద్వారా మానసిక బలం పెరిగి, ప్రశాంతమైన మనస్సుతో స్పష్టమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. శ్వాసపై ధ్యాస కేంద్రీకరించడం ద్వారా ఒత్తిడిని అధిగమించే శక్తి లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగా, ప్రాణాయామం, ధ్యానం కోసం కేటాయించాలని సూచించారు. పోలీసు విధులు అధిక ఒత్తిడితో కూడుకున్నవని, అందువల్ల ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని సీపీ సూచించారు. ఫియర్లెస్ సర్వీస్ ఫిట్ ఫోర్స్ , ఫోకస్డ్ మైండ్ అనే లక్ష్యంతో శారీరక దృఢత్వం, భావోద్వేగ సమతుల్యత, వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన పోలీసు వ్యవస్థ ద్వారానే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని పేర్కొంటూ బెటర్ హెల్త్ -- బెటర్ పోలీసింగ్ అనే సందేశాన్ని అందించారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగాదినోత్సవ వేడుకలు




సూర్యాపేట జూన్ 21 మనసాక్షి

12వ అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా సూర్యపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రంలో అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు ఆదివారం బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చకిలం రాజేశ్వరరావు, డాక్టర్ సుధీర్ కుమార్ డాక్టర్ సతీష్ పాల్గొన్నారు. సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం నిర్వాహకులు చాడ పాపి రెడ్డి తో పాటు వారి యొక్క శిష్య బృందం యోగ సాధకులు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా చకిలం రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో ప్రతి మనిషికి యోగా అవసరమని యోగాలో ఆసనాలే కాకుండా ప్రాణాయామములు, ధ్యానం ఉంది కాబట్టి మానసిక ఒత్తిడికి యోగ ఎంతో అవసరం అన్నారు. డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ వేల సంవత్సరాల క్రితం భారతదేశంలో ఉద్భవించిన యోగ....శారీరక,మానసిక ఆధ్యాత్మిక సాధనల కలయిక అని, శివుడిని మొదటి యోగి లేదా ఆది యోగిగా భావిస్తారు అని వేదాలు ఉపనిషత్తుల నుంచి నేటి ఆధునిక ఆచరణ వరకు దీని చరిత్ర అనేక దశలుగా విస్తరించిందని తెలిపారు.

నేటి ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడికి యోగ ఉత్తమ పరిష్కారమని గురుజీ చాడ పాపిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంత్ నిరంకార సంస్థ అధ్యక్షురాలు కడారి సరళ బ్రాహ్మణ కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్రరావు, మల్లారెడ్డి, వి లింగయ్య, గోరెంట్ల శ్రీనివాస్, ముప్పారపు నాగేశ్వరరావు, భాస్కరాచారి, జాల వెంకటరెడ్డి, కళ్యాణి, శ్రీదేవి, సుజాత, సంధ్య, సుధాకర్, రాజు, పద్మ, లక్ష్మి, మురళీకృష్ణ, ఉమా, వెంకన్న, రవికుమార్, అజయ్, సరిత,మంజుల, ధనలక్ష్మి శ్రీలత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివి

మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి 21 జూన్ మన సాక్షి



ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఆ మహనీయుని వర్ధంతి ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లో గల జయశంకర్ సర్కిల్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో ప్రజల వెన్నంటి ఉండి రాష్ట్ర సాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు. తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు. ఒక భారతీయ విద్యావే త్త సామాజిక కార్యకర్త అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రాంచందర్ యాదవ్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, గోవింద్ చారీ, కే రాంచందర్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న, కోదండరావు, గఫూర్, వార్డు మెంబర్ శ్రీకళ, వార్డు మెంబర్ పర్వీన్ బేగం, లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, సుధాకర్, రమణ, గోపి నగర్ అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ రమేష్, దేవులపల్లి శ్రీకాంత్, సురభి కాలనీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, వెంకట్ రాములు, రమేష్, సుధాకర్, రాజేందర్, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సయ్యద్ మీర్ అలీ, నటరాజ్, సత్యనారాయణ, కుటుంబరావు, మునియా నాయక్, సైదులు యాదవ్, షఫీ, సత్యనారాయణ, నర్సింహా, దానయ్య, తుకారాం, దస్తగిర్, కృష్ణ గౌడ్, మహేందర్ సింగ్, షైబాజ్, రాజు, హరీష్, భరత్, రేవంత్, నాందేవ్, రాజశేఖర్, మహిళలు ముంతాజ్ బేగం, కుమారి, కళ్యాణి, సుధారాణి, గౌసియా, లక్ష్మి, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## మున్సిపల్ చైర్మన్ నివేదిత

సూర్యాపేట జూన్ 21 మనసాక్షి



యోగతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం కిరాణం మర్చంట్ అసోసియేషన్ ప్రాంగణంలో యోగా గురువు రూప ఆధ్వర్యంలో 12 అంతర్జాతీయ యోగా డే సందర్భంగా యోగాలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు యోగాను దినచర్య లో భాగం చేసుకోవాలన్నారు. కుటుంబం లో తల్లి ఆరోగ్యాంగా ఉంటే కుటుంబం మొత్తం ఆరోగ్యాంగా ఉంటదన్నారు. అలాఉండాలి అంటే తల్లీ తో పాటు కుటుంబసభ్యులు అందరు ప్రతిరోజు యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. 44 వ వార్డు కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చి ఐక్యరాజ్యసమితిలో గలం వినిపించిన మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ వారి స్ఫూర్తితో, అన్నివయసుల వారు ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టి యోగ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమములో మోరిశెట్టి. లక్ష్మాధి, గుణగంటి. సతీష్ ,కిరాణం మర్చంట్ అధ్యక్షులు. వెన్న. రామచంద్రారెడ్డి , తెరాస నాయకులు సవరాల. సత్యనారాయణ , బొమ్మిడి. లక్ష్మినారాయణ, వీరవెల్లి. జనార్ధన్. యాదగిరి. వీరవెలి గిరి , వేణు ,బొల్లా. సంజీవరెడ్డి. విశ్రాంత ఉపాధ్యాయులు వల్లెం. శేఖర్ , కిరాణం మర్చేంట్ మేనేజర్ ఆనంద్, కుండాలిన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర మహిళా రాజకీయ విభాగ్ చైర్మన్ గా మోరిశెట్టి నివేదిత లక్ష్మాది

సూర్యాపేట జూన్ 21 మనసాక్షి




శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర మహిళా రాజకీయ కమిటీ చైర్మన్ గా సూర్యాపేట మునిసిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది నియామకమయ్యారు. ఈ మేరకు ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ చైర్ పర్సన్ నివాసములో శ్రీ వాసవి సేవాసమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించినందుకు పూరి సురేష్ శెట్టి కి ధన్యవాదాలు తెలిపారు. శ్రీ వాసవి సేవాసమితి చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలకు నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవర్శెట్టి నాగరాజు కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ గౌరవ సలహాదారులు గోపారపు రాజు సభ్యులు గుండా వెంకన్న(సుమన్) పాల్గొన్నారు.

# కేతేపల్లిలో 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవం.

కేతేపల్లి జూన్ 21 మనసాక్షి.



12వ అంతర్జాతీయ యోగ దినోత్సవం ఆదివారం సందర్భంగా కేతేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నేహా ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకుడు శ్రామలింగం యోగాసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఒత్తిడి నియంత్రణతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఆయన వివరించారు. ఆరోగ్య విస్తరణ అధికారి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, యోగను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు యువసాధనను నిరంతరం కొనసాగించాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఆదిలక్ష్మి, శోభారాణి, సైదులు, యోగ అభిలాషలు, తదితరులు పాల్గొన్నారు. .

# 650 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

**తుంగతుర్తి మన సాక్షి , జూన్ 21.**



సూర్యాపేట జిల్లా పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలలో ఎస్ టి ఎఫ్ టీముల ద్వారాఅక్రమ సారాబట్టీలను తొలగిస్తున్న జిల్లా ఎక్సైజ్ పోలీసులు.రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ . ఆదేశాలానుసారం ఎస్ టి ఎఫ్. టీమ్, సూర్యాపేట టీమ్ మరియు తుంగతుర్తి టీమ్‌లు సంయుక్తంగా జజిరెడ్డిగూడెం మరియు తుంగతుర్తి మండలాలలోని రాజన్న తాండా, అన్నారం, మేడిబాయి తాండా, మర్రిబాయి తాండా మరియు కొమ్మాల గ్రామాలలో విస్తృతంగ దాడులు నిర్వహించడం జరిగింది. అక్రమంగా సారా తయారుచేసి అమ్మే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తయారుచేసే కేంద్రాలపై మెరుపు దాడి విధించి వారిపై కేసులు నమోదు చేసి అట్టి బెల్లం పానకాన్ని ధ్వంసం చేసిన ఆప్కారి పోలీసులు.

ఈ దాడులలో 10 లీటర్ల ఐ.డి. (సారా) ను స్వాధీనం చేసుకోవడం జరిగినది మరియు 650 లీటర్ల బెల్లం పానకం అక్కడికక్కడే ద్వంసం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మొత్తం 4 కేసులు నమోదు చేయడం జరిగినది .ఈ దాడులలో మూర్తి (తుంగతుర్తి), స్వర్ణలత (సూర్యాపేట), శోభారాణి ఎస్ టి ఎఫ్. మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఇంకా కొన్ని మండలాలలో సారా తయారు చేయడం బందు చేయాలని ఎన్నోసార్లు పల్లె గ్రామాలలో చాటింపు చేసినప్పటికీ సారాను తయారు చేయడం తో పేద ప్రజల జీవితాలు రోగాల పాలు అవుతున్నాయని ఆరోగ్యం దెబ్బతిని ఊపిరితిత్తులు తూట్లు పడుతున్న చిన్న చిన్న గ్రామాలలో సారా అమ్మటం తయారు చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.

# ముక్కోనపు ఆటలో మూసి రాజకీయం

**అర్వపల్లి జూన్ 21 మన సాక్షి**



నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు తర్వాత మూసి ప్రాజెక్టుకు ఉన్న ఆయకట్టు మరే ప్రాజెక్టుకు లేదు.

ఇప్పుడు మూసి మత్స్య సహకార సంఘం కి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికలలో మూడు జిల్లాలు ,మూడు నియోజకవర్గాలు, ముగ్గురు ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం ఉంటుంది.

అలాగని ఏ ఎమ్మెల్యే కూడా ఈ ఎన్నికలను రాజకీయంగా తీసుకోరు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించి ఎన్నికలలో నకిరేకల్, సూర్యాపేట, తుంగతుర్తి, మూడు నియోజకవర్గాలకు సంబంధించిన మూడువేల561 మంది ఓటర్లు ఎన్నికలలో పాల్గొంటారు.

నకిరేకల్ నియోజకవర్గం నుండి వలపురం 551 ఓగోడు ,నడిగూడెం, 251, బొప్పారం ,కాసనకోడు, 222, ఓటర్లు ఉన్నారు. అదేవిధంగా సూర్యాపేట నియోజకవర్గం నుండి, సోలిపేట 287 మంది ఓటర్లు, రామచంద్రపురం 294 , రత్నపురం 508 , రామారాశీ 104, ఎండ్ల పెల్లి, 97, ఓటర్లు ఉన్నారు తుంగతుర్తి నియోజకవర్గం నుండి అర్వపల్లి జాజిరెడ్డిగూడెం, 324, వంగమర్తి 187, ఉయ్యాలవాడ, కొత్తగూడెం, 131. ఇటుకులపాడు 635 మంది ఓటర్లు, ఈ ఎన్నికల్లో ,పాల్గొంటారుఈ ఎన్నికలలో 13 మంది సభ్యులు ఉంటారు పదిమంది జనరల్ సభ్యులు, ఇద్దరు మహిళా సభ్యులు, ఒక్కరు ఎస్సీ ఎస్టీ సభ్యులు ఎన్నికల్లో పాల్గొంటారు.

26 మంది సభ్యులుగాను ఈసారి ఎన్నికలలో 34 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. కొంతమంది స్వతంత్ర అభ్యర్థులుగా ఈ పోటీలో పాల్గొంటున్నట్టు తెలిసింది.

ముఖ్యంగా మాజీ మూసి చైర్మన్, అల్వాల వీరయ్య ముదిరాజ్ వారసుడిగా మూసి మత్స్య కార్మిక సంఘం నాయకులలో ఆదరణ పొందిన అల్వాల వెంకటస్వామి ముదిరాజ్ ఒకవైపు, వామపక్షవాదిగా, పేరుపొందిన సాదుల నరసయ్య ముదిరాజ్ ఒకవైపు తమ అనుచరులతో, ప్యానెల్ , పోటీ లో ఉన్నారు.

వెంకటస్వామి ప్యానల్ బలపరిచినఅభ్యర్థులు, అల్వాల వెంకటస్వామి, అల్లి సైదులు, ఈదుల సురేష్, గోడ దాటి దశరథ, బత్తిని సైదులు,, భీమనబోయిన వీరభద్రం, భూపతి జానకి రాములు, మచ్చ మొదల సైదులు, మధురబోయిన సైదులు, మాదాసు శివ శంకర్,అంబటి అంజమ్మ, గోడ దాటి చంద్రమ్మ, పెల్లి అంజయ్య ఎస్సీ, ఈ అభ్యర్థులు కుటీలో ఉన్నారు.

అదేవిధంగా సాదుల, నరసయ్య ప్యానల్ నుండి అల్లి రామ్మోహన్ రాజ్, అల్లి సైదులు అంబటి వెంకన్న అంబటి శ్రీను గిస నాగరాజు, భూపతిశ్రీనివాస్, మాదా లక్ష్మీనారాయణ వెలుగుసైదులు , చెరుకు అంజమ్మ, జోగు లక్ష్మమ్మ, దుర్గం ఎల్లయ్య ఎస్సీ వీరు పోటీలుఉన్నారు, తుంగతుర్తి నకిరేకల్ రెండు నియోజకవర్గాలలో అధికార కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. సూర్యాపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ప్రతినిత్యం వహిస్తున్నారు.

రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఎన్నికలైనా ప్రత్యక్షంగానో పరోక్షంగానో రాజకీయరంగు కులుముకుంటరో ,లేదో తెలుస్తుంది. రేపటినుండి ప్రచారపు హోరు మారుమోగుతుంది, అందరికీ అనుకూలమైన అభ్యర్థి వెంకటస్వామి వైపు అత్యధికంగా ఓటర్లు మొగ్గుచూపుతున్నట్లు ప్రజలు అనుకుంటున్నారు. ఏది ఏమైనా రెండు రోజుల్లో అభ్యర్థుల గెలుపు ఓటములు ఓటర్లు నిర్ణయిస్తారు.

# డ్రగ్స్ రహిత సమాజం కొరకు అందరం కృషి చేద్దాం

**నడిగూడెం జూన్ 21,మన సాక్షి :**



డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణ ఏర్పాటులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూల కొరకు పనిచేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను గ్రామాల్లోకి రానీయకుండా ప్రజలు సహకరించాలని, మత్తు పదార్థాల విషయంలో తమకు తెలిసిన సమాచారం పోలీస్ శాఖకు అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత గ్రామంగా ఉంచేందుకు గ్రామస్తులందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# రైతు బిడ్డకు అంతర్జాతీయ గుర్తింపు

## సూర్యాపేటకు చెందిన ముత్యంరాజు గురుస్వామికి డాక్టరేట్

**సూర్యాపేట జూన్ 21 మనసాక్షి**

సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఆధ్యాత్మిక, సామాజిక సేవకులు, ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యంరాజు గురుస్వామి ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ పురస్కారానికి ఎంపికయ్యారు.ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక అకాడమీ ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక పరిశోధన విశ్వవిద్యాలయం యాజమాన్యం ఆయనకు ఉద్యానవనం, దైవత్వం, ఆధ్యాత్మికత మరియు సామాజిక సేవ విభాగంలో ఈ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనుంది. ఈ పురస్కార ప్రదానోత్సవం ఈనెల 27న తమిళనాడు రాష్ట్రం హోసూర్‌లో ఘనంగా జరగనుంది.

**రైతు బిడ్డ నుంచి గురుస్వామి దాకా:**

నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలో రైతు కుటుంబానికి చెందిన రంగు సత్తయ్య గౌడ్, బుచ్చమ్మ దంపతులకు మొదటి సంతానంగా 1977 మే 9న ముత్యంరాజు జన్మించారు. చిన్నతనం నుంచే సేవాభావం అలవర్చుకున్న ఆయన, 1994లోనే నవోదయ యువజన సంఘాన్ని స్థాపించి మిత్రులతో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భారత జాతీయ విద్యార్థి సంఘంలో కూడా క్రియాశీలకంగా పనిచేశారు.

**అయ్యప్ప తత్వ ప్రచారకుడు:**

గత 25 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి దీక్ష తీసుకుంటూ, గురుస్వామిగా వేలాది మంది భక్తులకు అయ్యప్ప తత్వాన్ని బోధిస్తున్నారు. దైవభక్తితో పాటు సేవాభావం పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభలో కీలకంగా వ్యవహరిస్తూ, దాతల సహకారంతో పేదలకు నిత్యాన్నదానం, అల్పాహార పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



**రైతు సేవకే అంకితం :**

రైతులకు సేవ చేయాలనే సంకల్పంతో తక్కువ వేతనమైనప్పటికీ, గత 16 సంవత్సరాలుగా ఉద్యాన శాఖలో ఉద్యాన విస్తరణ అధికారిగా పనిచేస్తూ రైతులకు విశేష సేవలు అందిస్తున్నారు. ఆధునిక పద్ధతులు, కొత్త వంగడాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

**జర్నలిజంపై మక్కువ :**

సమాజ సేవతో పాటు జర్నలిజంపై ఉన్న మక్కువతో 1997 నుండి పత్రికా రంగంలో జర్నలిస్టుగా నిస్వార్థంగా పనిచేస్తున్నారు. సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

తనను గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేసిన ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక అకాడమీ యాజమాన్యానికి ముత్యంరాజు గురుస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ అంతరాయం

**ఆర్వపల్లి, జూన్ 21 మన సాక్షి**



మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ నుండి వివిధ గ్రామాలకు వెళ్లే విద్యుత్తు లైన్లకు సోమవారం ఉదయం ఏడు గంటల నుండి 10 గంటల వరకు మరమ్మతు చూస్తున్నామని మండల విద్యుత్ శాఖ అధికారి వాస శ్రీకాంత్ తెలిపారు.

ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యుత్తు మరమ్మత్తులు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా ఉదయం నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని తెలిపారు. అర్వపల్లి జాజిరెడ్డిగూడెం, గ్రామ ప్రజలు విద్యుత్ సిబ్బందితో సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, మల్లికార్జున్, హబీబ్, రమేష్,, నాగరాజు సైదులు రాములు, పరమేష్, పాల్గొన్నారు

# కుంచమర్తి పాల సంఘం చైర్మన్ గా మన్నె బిక్షం.



**అర్వపల్లి జూన్ 21 మన సాక్షి**

మండల పరిధిలోని మేజర్ పాల సంఘం అయినా కుంచమర్తి గ్రామ పాల ఉత్పత్తి దారుల చైర్మన్గా మన్నెబిక్షం, బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏకగ్రీవంగా గె లిచినట్లు మాజీ ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నరసయ్య, తెలిపారు. ఆదివారం జరిగిన పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. డైరెక్టర్లుగా బీరువాలు నారాయణరెడ్డి, బత్తుల రాములు, చింతల సుగుణమ్మ, కందుకూరు సైదులు, ల ను ఎన్నుకున్నారు.నూతన చైర్మన్గా గా పదవి బాధ్యతలుస్వీకరించిన, మన్నే బిక్షాన్ని, మాజీ ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి వీరస్వామి, మన్నె,సింహాద్రి యాదవ్, దుబ్బాక ఎల్లం రాజు, ఉప సర్పంచ్ అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు, పేసరా,దయాకర్ రెడ్డి, ఏ వెంకటరెడ్డి మన్న సైదులు, గోల బిక్షం, ఉగ్గ నాగరాజు, పాల సంఘం ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతతకు యోగ ఎంతో ఉపయోగం




**గరిడేపల్లి మనసా క్షి జూన్ 22**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి మండలంలోని అన్ని పాఠశాలల్లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ ప్రాథమిక పాఠశాల గరిడేపల్లి నందు పాల్గొని యోగాసనాలు వాటి ప్రాధాన్యత గురించి వివరించారు వ్యక్తి యొక్క మానసిక ప్రశాంతతకు యోగ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి , దీప్తి , కిషోర్ బాబు, సౌజన్య సిఆర్పిలు, రామకృష్ణ, అశోక్ కుమార్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 22న పనిగిరి బుద్ధ క్షేత్రానికి మంత్రి జూపల్లి రాక

## ఎమ్మెల్యే మందుల సామిల్.

**తుంగతుర్తి మన సాక్షి జూన్ 21.**



తుంగతుర్తి మండల పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామిల్ మాట్లాడుతూ నేడు జయశంకర్ సార్ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. ఈనెల 22 సోమవారం ఉదయం నాగారం మండలంలోని కనిగిరి బుద్ధ క్షేత్రం వద్ద బుద్ధుని పూర్వ పు రకరకాల బుద్ధుని అవశేషాలు ఎన్నో రకాల బుద్ధ నిక్షేపాలు ఈ గుట్టపై ఎన్నో సంవత్సరాల నుండి బుద్ధుని ప్రతిమలు ఇతర రాష్ట్రాలలో కూడా ఇలాంటి విగ్రహాలు లేవని ఆనాటి పూర్వికులు చెబుతున్న కొన్ని వందల సంవత్సరాల కాలం నాటి ఈ బుద్ధ క్షేత్రాన్ని పరిశీలించుటకు అభివృద్ధి చేయుటకు తెలంగాణ పర్యాటక ఎక్సైజ్ సాంస్కృతిక పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు రావడం జరుగుతుంది కావున మన ప్రాంతంలోని మన మండలాలలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నారు. అదేవిధంగా ఈనెల 24న బుధవారం నాడు నూతనకల్ మండలంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పర్యటన కార్యక్రమం ఉన్నందున వారు విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభం కొన్ని రోడ్లు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు రావడం జరుగుతున్నది కావున తుంగతుర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు. మన నియోజకవర్గంలోని రెండు మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేస్తున్న మంత్రులకు స్వాగతం పలకడానికి ప్రతి కార్యకర్త సైనికు నీ గా తరలిరావాలని పిలుపునిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గం లోని 9 మండలాల నుండి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ ఎన్ఎస్ఈఐ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మోత్కూర్. తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ లు పిఎసిఎస్ చైర్మన్లు పలు మండలాల మండల శాఖ అధ్యక్షులు తిరుమలగిరి అధ్యక్షులు నరేష్ తుంగతుర్తి అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ నాగారం అధ్యక్షులు తోడుసు లింగయ్య. మద్దిరాల మండల అధ్యక్షుడు అవిలమల్లు. ఆరో పెల్లి మండల అధ్యక్షుడు సత్యం. నూతనకల్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పలు మండలాల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు మండలాల దేవాలయ కమిటీ చైర్మన్లు. మహిళా కాంగ్రెస్ సభ్యురాలు ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు.

# గెస్ట్ హౌస్ నిర్మాణానికి స్థల సేకరణ

**అర్వపల్లి జూన్ 21 మన సాక్షి**



చారుతాత్మకమైన అర్వపల్లి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థాన ఆవరణలో, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించే గెస్ట్ హౌస్ నిర్మాణం కొరకు ఆదివారం స్థలం పరిశీలించారు. టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అర్వపల్లి యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి ఇచ్చిన హామీ మేరకు టూరిజం కార్పొరేషన్ ఆధ్వర్యంలో గెస్ట్ హౌస్ నిర్మించేందుకు అధికారులు స్థల పరిశీలన సేకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి ,ఆధ్వర్యంలో, టూరిజం అధికారులు దేవాలయ ప్రాంగణంలో గెస్ట్ హౌస్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో డి ఈ విద్యాసాగర్ ఏఈ మణికంఠ చైర్మన్ రాజేందర్ రెడ్డి, స్వచ్ఛంద సేవ సభ్యులు కోమటి సోమయ్య, వెంకటేష్ సొల్లవుద్దిన్, దేవాలయ అర్చకులు అర్వపల్లి రాంబాబు అయ్యగారు, పవనాచార్యులు పాల్గొన్నారు

# కొండయ్య గూడెం నూతన గ్రామపంచాయతీ శంకుస్థాపన

**గరిడేపల్లి జూన్ 22 మనసాక్షి**



గరిడేపల్లి మండలంకొండయ్య గూడెం గ్రామంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ నూతన బిల్డింగు శంకుస్థాపన చేయించడం జరిగినది ఈ సందర్భంగా, సర్పంచ్ మంగమ్మ కోటిరెడ్డి మాట్లాడుతూ కొండయ్య గూడెం గ్రామ అభివృద్ధికి భారీ నీటిపారుదల శాఖ మాత్యులు చేస్తున్న కృషిని అభినందించారు అలాగే నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ కు ముగ్గులు పోయడం జరిగినది ఈ కార్యక్రమంలో కొండాయిగూడెం గ్రామ సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి మరియు పంచాయతీరాజ్ ఏఈ కళ్యాణ్ ఉప సర్పంచ్ శిరీష మోహన్ రెడ్డి వార్డ్ మెంబర్లు అంబటి మోహన్ రెడ్డి కందుల నాగిరెడ్డి సునీత శోభన్ బాబు కేతిరెడ్డి,చెన్నారెడ్డి, కందుల సైదిరెడ్డి కందుల సైదిరెడ్డి సామల లక్ష్మారెడ్డి కర్ణ సైదిరెడ్డి బుడమ వీరయ్య,కందుల సైదిరెడ్డి,కందుల శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్త

**అందోల్ , జూన్ 21, మనసాక్షి:**



ప్రొఫెసర్ జయశంకర్ చూపిన బాటలోనే కొత్త టీఆర్ఎస్ పార్టీ నడుస్తుందని, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తయని టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాలయ్య అన్నారు. శనివారం జోగిపేట ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం హనుమాన్ చౌరస్తాలో ఇటీవల మాజీ ఎమ్మెల్సీ కవిత స్థాపించిన టీఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ భాష, సంస్కృతి పరిరక్షణ కోసం టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సేన) పార్టీ కృషి చేస్తుందని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమంపై నిర్లక్ష్యం చూపుతుందని, ఎరువులు లభించక వారు గోస పడుతున్నారనిజిల్లా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై టీఆర్ఎస్ పార్టీ పోరాడడానికి ముందుంటుందని తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఆయన తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. టీఆర్ఎస్ అధినేత కవిత పార్టీ జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో కొత్త సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడం ఖాయమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఆందోళనలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అందోలు నియోజకవర్గ సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని, మంచినీరు, రోడ్లు, వైద్య సౌకర్యాల మెరుగుదలకు కషి చేస్తామన్నారు. విద్యార్థి, యువజన విభాగాలను బలోపేతం చేస్తామని చెప్పారు. పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి జయశంకర్ ఆశయాలు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు ఎండీ ఖలీల్‌తో పాటు అందోలు, టేక్మాల్ మండలాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

**హన్వాడ, జూన్ 21, మన సాక్షి**



: మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలంలోని వెంకటమ్మ కుంట తండా నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆదివారం మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, స్థానిక ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించ డంలో ఈ భవనం కీలకంగా ఉంటుం దని అన్నారు. గ్రామాల అభివృద్దే లక్ష్యం గా నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తున్నదని, ఇప్పటికీ మండలంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా మండలం లో ఆరు నూతన జీపీ భవనాలు ప్రారంభం చేశామని ఇంకా చేస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అమలులో పారదర్శకత వేగం పెరగడానికి పంచాయతీ భవనం ముఖ్యపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అనంతరం మహిళా సంఘ భవనం చీ=జు+ూ 10 లక్షల నిధులతో శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అద్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి , బీజేపీ మండల అద్యక్షులు కొండా లింగన్న, రఘురామ్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ చెన్నప్ప, ,ఉప సర్పంచ్లు తిరుమలయ్య,మాజీ సర్పంచ్ లు జూక్య, రాములు ,సురేందర్ నాయక్, వేణుగోపాల్, చంద్రశేఖర్ ,శివ నాయక్, అరవింద చారి, చింటూ, రాజు, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలి.





**నారాయణపేట టౌన్, జూన్ 21 మనసాక్షి :-**

ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని యోగాతో మంచి ఆరోగ్యం సమకూరుతుందని ప్రధాన వక్తలు స్పష్టం చేశారు.అలాగే ప్రధాని నరేంద్రమోడీ చొరవతోనే ప్రపంచ యోగా దినోత్సవం ప్రతి దేశంలో జరుపుకుంటున్నారని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం నారాయణపేట లోని పతంజలి యోగా కేంద్రంలో జిల్లా యోగా అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథు లుగా , బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ , కుంగ్ ఫు అధ్యక్షుడు రఘువీర్ యాదవ్,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ , మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేత , వైస్ చైర్మన్ మంజుల యోగా గురువులు ప్రజాప్రతి నిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో యోగా సాధన చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ప్రపంచానికి భారతదేశం అందించిన అత్యంత గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక, శాస్త్రీయ జీవన విధానం యోగా అని అన్నారు. వేల సంవత్సరాల క్రితమే భారతీయ ఋషులు మానవ సంక్షేమం కోసం అందించిన ఈ మహోన్నత సాధన నేడు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందికి ఆరోగ్యం, మానసిక ప్రశాంత త,ఆత్మవిశ్వాసాన్ని అంది స్తోందని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో 2014లో ఐక్యరాజ్యసమితి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడం భారతదేశ ఆధ్యాత్మిక వైభవానికి ప్రపంచ గుర్తింపు లభించిన చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. 2015 నుంచి ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని నిర్వ హిస్తుండటం భారతదేశాన్నివిశ్వగురు స్థానానికి మరింత చేరువ చేస్తోందని తెలిపారు.యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని,శరీరం--మనస్సు--ఆత్మలను సమన్వయం చేసే సంపూర్ణ జీవన విధానమని పేర్కొన్నారు. ఆధునిక జీవ నశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళన, నిరాశ, కోపం, ద్వేషం వంటి ప్రతి కూల భావాలను తొలగించి ఆత్మశాంతి, మానసిక ప్రశాం తత, సానుకూల ఆలోచనల ను పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుం దని తెలిపారు.మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించడంలో యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందని అన్నారు. యోగా ద్వారా వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబ, సామాజి క,జాతీయ స్థాయిలో సాను కూల మార్పులు సాధ్యమ వుతాయని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి ప్రపం చానికి అందించిన "వసుధైవ కుటుంబకం" అనే భావన నేడు మరింత ప్రాసంగికంగా మారిందన్నారు. ప్రపంచమంతా ఒక కుటుంబమనే ఆలో చనతోనే శాంతి, సామర స్యం, మానవతా విలువలు వికసిస్తాయని, యోగా ఆ భావనను ఆచరణలో చూపించే మహత్తర సాధ నమని వివరించారు.

యుద్ధాలు, హింస, మానసిక అశాంతి పెరుగుతున్న ప్రస్తు త పరిస్థితుల్లో ప్రపంచానికి యోగా అత్యవసరమైందని, భారతదేశం అందించిన ఈ అమూల్యమైన సంపదను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయిస్తే ఆరోగ్య వంతమైన కుటుంబం, ఆరోగ్యవంతమైన సమాజం, ఆరోగ్యవంతమైన భారత్ నిర్మాణం సాధ్యమవు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు యోగా సాధకులు యోగ సాధన ద్వారా తమ ఆరోగ్యంలో వచ్చిన మార్పు లు, పొందిన ప్రయోజనాల ను స్వయంగా వివరించారు. ముఖ్యంగా 65 సంవత్సరాల వయస్సు గల పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు ప్రదర్శించిన యోగాసనాలు సభికులను విశేషంగా ఆకట్టు కుని అందరి ప్రశంసలు అందుకున్నాయి.అనంతరం యోగా గురువులు కుంగ్ - ఫ్యూ విద్యార్థుల చేత వివిధ యోగాసనాలను ప్రదర్శిస్తూ, పాల్గొన్న వారితో యోగాభ్యాసం చేయించారు. యోగా సేవలను గుర్తిస్తూ గురువులను ఘనంగా సన్మానించారు. నిత్యం పతంజలి యోగా కేంద్రంలో యోగాభ్యాసం చేస్తున్న సాధకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# వెల్దండలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

**వెల్దండ జూన్ 21 మన సాక్షి:**



వెల్దండ బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..తెలంగాణ సిద్ధార్థ కొత్త స్వరాష్ట్ర భావజాల వ్యాప్తి కోసం జీవితాన్ని అర్పించిన ఉద్యమ ప్రధాత అని కొనియాడారు. జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన ఉద్యమ స్ఫూర్తితోనే భరోసా నాయకులంతా పోరాటాన్ని కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, ఎంపిటిసి హనుమంతు నాయక్ మాజీ ఉపసర్పంచ్ నరసింహ, ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ రాములు, మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజ్ మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి,హనుమంతు నాయక్, వార్డు మెంబర్స్ , లాలయ్య, రమేష్, గోపాల్, శ్రీను, ప్రవీణ్, యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించిన మార్కెట్ చైర్మన్ శివారెడ్డి.

**నారాయణపేట టౌన్, జూన్ 21 మనసాక్షి :-**



నారాయణ పేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి,మాజీ డీసీసీ సభ్యులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం లింగంపల్లి గ్రామంలో సురేష్ చారీ నూతన గృహాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ప్రారంబించారు. కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ భాగ్యమ్మ జగన్,ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవరెడ్డి , మైనారిటీ కోఆప్షన్ సభ్యులు గౌస్ కొల్లంపల్లి, మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, పేరపల్ల మాజీ ఎంపీటీసీ శంకర్, లింగంపల్లి పార్టీ కార్యకర్తలు భీంప్రకాష్, బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్ సార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వడ్డే సైదిరెడ్డి ఎన్నిక

**మాడుగులపల్లి జూన్ 21 మన సాక్షి**



రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఆదేశానుసారంగా ఆదివారం మాడుగులపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా చెరువుపల్లి గ్రామ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి ఎన్నికయ్యారు.ఈ ఎన్నిక సందర్భంగా మండలంలోని పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల సమస్యలను సమన్వయంతో పరిష్కరించడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని వడ్డే సైదిరెడ్డి తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాలకు సమాన ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, సాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి ల సహకారంతో అన్ని గ్రామాల అభివృద్ధికై నిధులు తెచ్చి అన్ని గ్రామాలకు సమాన ప్రాధాన్యత కల్పిస్తానని అన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారంలో వడ్డే సైదిరెడ్డి నాయకత్వం సర్పంచులకు మరింత బలం చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన బాధ్యతల్లో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డి,నరసింహ, సైదిరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పెను ప్రమాదం

## తగలబడిన టీజీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు




**కరీంనగర్ జూన్ 21, మనసాక్షి :**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు శివారులో ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) కి చెందిన ఒక (జేబీఎం) ఎలక్ట్రిక్ బస్సులో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. బస్సు కరీంనగర్ నుండి హైదరాబాద్‌కు 41 మంది ప్రయాణికులతో బయలుదేరిన కొద్దిసేపటికే ఈ ప్రమాదం సంభవించింది. సమయస్ఫూర్తితో ప్రాణాలు కాపాడిన డ్రైవర్.. బస్సు అలుగునూరు సమీపంలోకి రాగానే ఒక్కసారిగా దట్టమైన పొగలు రావడాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమయ్యాడు. రోడ్డు పక్కన బస్సును ఆపి, ప్రధాన ద్వారంతో పాటు ఎమర్జెన్సీ గేట్లను ఓపెన్ చేసి ప్రయాణికులందరినీ కిందకు దించేశాడు. ప్రయాణికులు కిందకు దిగిన క్షణాల్లోనే బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు ఉవ్వెత్తున ఎగసిపడి బస్సు మొత్తానికి వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే బస్సు పూర్తిగా కాలిబూడిదై కేవలం అస్థిపంజరంలా మిగిలింది. డ్రైవర్ సరైన సమయంలో స్పందించడం వల్ల 41 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో ఒక పెద్ద ప్రమాదం తప్పిందని, దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



# మేకపోతుల బిక్షం కి నివాళులర్పించిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

## గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి

**గరిడేపల్లి జూన్ 22 మనసాక్షి**

గరిడేపల్లి లో సాక్షి విలేకరి మేకపోతుల వెంకటేశ్వర్లు తండ్రి గారైన స్వర్గీయ మేక పోతుల భిక్షం గౌడ్ పెద్ద ఖర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు వారి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీ రంగనాథ్, మాజీ జెడ్పిటిసి పెండ్యం శ్రీనివాస్ గౌడ్, జిల్లా సర్పంచుల పూర్ణ అధ్యక్షులు గుండు రామంజిగౌడ్, జిల్లా పార్టీ కార్యదర్శి బచ్చులకూరి కృష్ణ ప్రసాద్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**గుర్రంపోడు, జూన్ 21, మన సాక్షి :**



గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో వివిధ సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. జూనూతల గ్రామానికి చెందిన వాకిటి చంద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న ఆయన.. చంద్రయ్య నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేసి ధైర్యం చెప్పారు.అనంతరం కొప్పుల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోట్ర శ్రీనివాస్ గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతుండటంతో ఆయనను కలిసి పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం నగదు సహాయం అందించారు. ఇటీవల మరణించిన తరి నరసింహ కుటుంబ సభ్యులను గోపాల్ రెడ్డి ఓదార్చారు. నరసింహ భార్య వెంకటమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలే రామచంద్రం, అయితగోని కృష్ణ గౌడ్, వెల్దండ వెంకటరెడ్డి, వేముల యాదయ్య, ముడుసు పవన్, గంటే కుంపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బోత్తలపాలెం మోడల్ స్కూల్‌లో అతిథి ఆధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**దామరచర్ల జూన్ 21 మన సాక్షి**




మండల పరిధిలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో అతిధి ఆధ్యాపక పోస్టు నియామకానికి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పోతురాజు నరహరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పిజిటి ఎకనామిక్స్ బోధించుటకు ఎంఏ ఎకనామిక్స్ మరియు బిఎడ్ లో అర్హతతో అనుభవం కలిగిన అభ్యర్థులు ఈనెల 25 వ తేదీలోపు పాఠశాలలో నిర్వహించే టీచింగ్ డెమోకు, ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలని తెలియజేశారు.

# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

**నాచారం,జూన్21,మన సాక్షి**



యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం లోని వాల్యూ జోన్ సహకారంతో మల్కా ప్రకాష్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా గురువు జ్యోతి యోగాసనాల విశిష్టత ను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ లు హాజరై ఈ మాట్లాడుతూ.. ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నా రన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. రోజూ ఒక గంట సాధన చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, అనితా పద్మ రెడ్డి, మల్లేల నర్సింగ్ రావు, రాగిరి మోహన్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, బెక్కరి రవీందర్ రెడ్డి, పాదం వెంకటేష్, ఉదయ్ చందర్, రాంబాబు, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌డీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి హాఫీజ్‌పేట్‌లో 21జూన్ మన సాక్షి**

సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) తెలంగాణ రాష్ట్రంలో తన ప్రస్థానాన్ని మరింత విస్తృతం చేస్తూ నూతన రాష్ట్ర కమిటీని అధికారికంగా ప్రకటించింది. హైదరాబాద్‌లోని న్యూ హాఫీజ్‌పేట్‌లో గల ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఘనమైన బహిరంగ కార్యక్రమంలో నూతన పదాధికారుల ఎంపికను ఖరారు చేశారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 14 రాష్ట్రాల్లో బలీయమైన ఉనికిని చాటుకున్న ఎస్‌డీపీఐ, ప్రస్తుతం తెలంగాణను తన 15వ రాష్ట్రంగా చేర్చుకుంటూ సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేసుకుంది.

?ఢిల్లీలోని ఫిక్కీ (ఫిక్కి ) ఆడిటోరియంలో ప్రారంభమైన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల (ఫార్మషన్ డే ) సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కమిటీని ప్రకటించడం గమనార్హం. సదస్సులో ఎస్‌డీపీఐ జాతీయ ఉపాధ్యక్షుడు మహమ్మద్ షఫీ, జాతీయ ప్రధాన కార్యదర్శి రియాజ్ ఫరంగిపేటే, జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యుడు అథౌల్లా ఖాన్, ప్రముఖ మహిళా నాయకురాలు షీబా మినాయ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. సందర్భంగా ప్రకటించిన నూతన కమిటీకి మన్సూర్ సాహెబ్ అధ్యక్షుడిగా (ప్రెసిడెంట్ ), బాల్కి సాహెబ్ ఉపాధ్యక్షుడిగా (వైస్ ప్రెసిడెంట్ ), మరియు అఫాన్ సాహెబ్ ప్రధాన కార్యదర్శిగా (జనరల్ సెక్రటరీ ) ఎంపికయ్యారు.

**ప్రజా సమస్యలపైనే మా పోరాటం**



ఈ సందర్భంగా జాతీయ నేతలు మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమానత్వం, మరియు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణే ఎస్‌డీపీఐ యొక్క మూల సిద్ధాంతాలని స్పష్టం చేశారు. పార్టీలో నాయకులు, కార్యకర్తలు అనే తేడాలు ఉండవని, ప్రజా శ్రేయస్సు కోసం అందరూ సమానంగా శ్రమించాల్సి ఉంటుందని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా పార్టీని గ్రామ స్థాయి మరియు బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.

?ప్రస్తుత పాలకుల తీరుపై జాతీయ ప్రతినిధులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం కేవలం హిందూ-ముస్లిం రాజకీయాలకే పరిమితమైందని, ప్రజల అసలు సమస్యలను పక్కనబెట్టేసిందని మండిపారు. మరోవైపు, ప్రధాన ప్రతిపక్షాలు కేవలం తమ వారసత్వ రాజకీయాలను కాపాడుకోవడానికి, తమ పార్టీలను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా మార్చుకోవడానికే పరిమితమయ్యాయని ఆరోపించారు. ఎస్‌డీపీఐ అనేది ఏ ఒక్క కుటుంబానికో లేదా వ్యక్తికో చెందిన సంస్థ కాదు. దీనికి అసలైన అధిపతులు ఈ దేశ ప్రజలే. ఆకలి నుండి విముక్తి - భయం నుండి విముక్తి అనే నినాదంతో మేము ప్రజల ముందుకు వెళ్తున్నాం. కూడు, గూడు, బట్ట, విద్య, వైద్యం లాంటి కనీస హక్కుల సాధన కోసం మా బూత్ స్థాయి కమిటీలు ప్రతి ఇంటికీ వెళ్లి నిరంతరం పోరాడతాయి అని నేతలు స్పష్టం చేశారు.

?రాజకీయ పొత్తులపై స్పష్టత.. ఎంఐఎంకు సవాల్

రాజకీయ పొత్తుల వ్యూహంపై పార్టీ నేతలు కీలక వ్యాఖ్యలు చేశారు. సమాజ శ్రేయస్సు కోసం, పీడిత వర్గాల హక్కుల కోసం పనిచేసే ఏ ప్రజాస్వామ్య, లౌకికవాద భావజాలం కలిగిన పార్టీలతోనైనా కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అయితే, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో మాత్రం ఎలాంటి పొత్తులు ఉండవని ఖరాకండిగా చెప్పారు. ఇదే క్రమంలో ఎంఐఎం (మిమల్ని ) పార్టీకి నాయకత్వం ప్రత్యక్ష సవాల్ విసిరింది. అవసరమైతే ప్రజా సమస్యలపై ఎంఐఎంతో కలిసి పనిచేసేందుకు ఎస్‌డీపీఐ సిద్ధంగా ఉందని, కానీ కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు భయపడకుండా, లౌకిక విలువలతో ప్రజల పక్షాన నిలబడే ధైర్యం వారికి ఉందా? అని ప్రశ్నించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఒక బహుజన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేస్తాయని ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు.

# ఐచర్ వాహనం చక్రాల కింద నలిగి వృద్ధురాలు మృతి

**రామసముద్రం జూన్ 21మనసాక్షి**



అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలం మాలేనత్తం గ్రామానికి చెందిన పెద్ద రెడ్డెప్ప భార్య ఆదెమ్మ 60 తమ వ్యవసాయపొలంలో పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా వర్షం కురిసింది వెంటనే ఆదెమ్మ తల దాచుకోవడానికి నిలిపి ఉన్న ఐచర్ వాహనం కిందకు వెళ్ళింది డ్రైవర్ బండి స్టార్ట్ చేసి ముందుకు సాగడంతో వెనక చక్రాల కింద నలిగిపోయిన ఆదెమ్మ కు తీవ్రంగా గాయం అయ్యింది వెంటనే స్థానికులు గమనించి ఆదెమ్మను పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించే చికిత్సలు అందిస్తుండగా చికిత్స పొందుతూ ఆదెమ్మ మృతి చెందింది, వివరాలు తెలియాల్సి ఉంది

# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**హన్వాడ, జూన్ 21, మన సాక్షి:**



అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని హన్వాడ మండల పరిధిలో బిజెపి మండల అధ్యక్షుడు కొండ లింగన్న ఆధ్వర్యంలో ఆదివారం యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యోగ శిక్షకులు శ్రీనివాస్ గౌడ్ హాజరై యోగాసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా కొండ లింగన్న మాట్లాడుతూ యోగా సాధన ద్వారా శారీరిక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొని సుదీర్ఘకాలం ఆరోగ్యంవంతమైన జీవనం గడపవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వేణు, గోపాల్, చంద్రశేఖర్, అరవింద చారి, శివ, ప్రసాద్ గౌడ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

## 12 మంది అరెస్ట్, నగదు మరియు వాహనాలు సీజ్

**కరీంనగర్ జూన్ 21, మనసాక్షి :**



కరీంనగర్ నగరంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కాపువాడలోని ఒక ప్రైవేట్ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట (మూడు పత్తల) ఆట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో కరీంనగర్ టాస్క్ఫోర్స్ పోలీసులు బెట్టింగ్ రాయుళ్ల ఆట కట్టించి, భారీగా నగదు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

**నమ్మదగిన సమాచారంతో మెరుపు దాడి**

పోలీసులకు అందిన నమ్మదగిన సమాచారం మేరకు కాపువాడలోని సదరు ప్రైవేట్ నివాసంపై టాస్క్‌ఫోర్స్ బృందం హఠాత్తుగా దాడి చేసింది. డబ్బులు పణంగా పెట్టి జూదం ఆడుతున్న 12 మంది వ్యక్తులను పోలీసులు అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు.

**భారీగా సొత్తు స్వాధీనం**

ఈ దాడిలో నిందితుల నుండి రూ. 37,670/- నగదు స్వాధీనం చేసుకుని,12 మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. నిందితులకు సంబంధించిన ఒక రెనాల్ట్ కారు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, మొబైల్ ఫోన్లు మరియు వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కరీంనగర్ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ తెలిపారు. నగరంలో ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ ఈ సందర్భంగా తీవ్రంగా హెచ్చరించారు.

# వెల్దండలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**వెల్దండ జూన్ 21 మన సాక్షి:**




అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రములోని తక్షశిల హైస్కూల్లో విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. అనంతరం ఉపాధ్యాయులు జంగయ్య , శేఖర్ మాట్లాడుతూ.. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం ఉంటేనే మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్టు అన్నారు. యోగా వలన విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుందని తద్వారా చదువులు కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అభ్యుదయ నగర్ కాలనీలో భూ వివాదం

**రాజేంద్రనగర్ జూన్ 21,మనసాక్షి :**



బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అభ్యుదయ నగర్ కాలనీలో భూ వివాదం చెలరేగింది. తమ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి ప్రహరీ, గదిని కూల్చివేశారని మాజీ వార్డు మెంబర్ కుటుంబం ఆరోపించింది.

అభ్యుదయ నగర్ కాలనీ సర్వే నంబర్ 48, 49లో ఉన్న 267 గజాల స్థలాన్ని నాలుగేళ్ల క్రితం జే.ముకుంద ఆనంద్ వద్ద నుంచి తమ కుటుంబం కొనుగోలు చేసిందని మాజీ కార్పొరేటర్ నాగుల స్రవంతి భర్త, మాజీ వార్డు మెంబర్ నాగుల నరేందర్ తెలిపారు. అయితే ఈ స్థలం తమదేనంటూ కొంతమంది ఆదివారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో జేసీబీ తీసుకువచ్చి ప్రహరీ గేటు, గదిని నేలమట్టం చేశారని ఆరోపించారు. తెల్లవారుజామున జేసీబీతో వచ్చి కూల్చివేతకు పాల్పడటంపై నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధిత కుటుంబం తెలిపింది.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**శంకర్‌పల్లి: జూన్ 21: (మన సాక్షి):**



ఆరోగ్యకరమైన జీవనశైలి, మానసిక ప్రశాంతత, సమగ్ర శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, ఐసీఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ విద్యార్థి కార్యకలాపాల విభాగం ఆధ్వర్యంలో 'యోగ సంగమ్' పేరుతో అద్భుతమైన యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం యోగా సాధనతో ఉత్సాహభరితంగా మారి, విద్యార్థులు, అధ్యాపకులు, ఆరోగ్యాభిలాషులు పాల్గొని యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం అభ్యసించారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని ఐబీఎస్ అధికారిక ఫిట్‌నెస్ మరియు స్పోర్ట్స్ క్లబ్ టీమ్ వివిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ మెంటర్ ప్రొఫెసర్ శ్వేతా సింగ్, అంతర్గత యోగా నిపుణురాలు ప్రొఫెసర్ అనిత ఆచార్య, విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొఫెసర్ మాధవి గరికపర్తి మార్గనిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలు ప్రారంభం



**రామసముద్రం జూన్ 21 మనసాక్షి**

రాజంపేట పట్టణం.ఆదివారం ఒంటిమిట్ట మండలం కోన్రాజుపల్లి అరుంధతి వాడ గ్రామం నందు పర్యటిస్తూ శ్రీ.శ్రీ.శ్రీ అభయాంజనేయ స్వామి వారి చతుర్ధ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆలయ బ్రహ్మోత్సవాలు,మన ప్రాంతీయ సంస్కృతికి,ఆచారాలకు నిదర్శనమని పేర్కొన్నారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ సంస్కృతిని కాపాడడంలో ఇటువంటి సాంప్రదాయ క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

అదేవిధంగా రైతన్నలు పశు సంపాదన గౌరవిస్తూ,నిర్వహించే ఈ పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహాన్ని నింపుతాయని చమర్తి కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మరియు నందలూరు పార్టీ ముఖ్య నాయకులు గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పైప్‌లైన్ మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి 21 జూన్ మన సాక్షి**



శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ ప్రధాన రహదారిపై దెబ్బతిన్న 450 మి.మీ. ఆర్ సిసి,యుజిడి పైప్‌లైన్ మరమ్మత్తు, పునరుద్ధరణ పనులను ఆదివారం ఎమ్మెల్యే గాంధీ యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , జలమండలి ,సీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మరమ్మత్తు పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మాధవ హిల్స్, శిల్ప వ్యాలీ కాలనీలలో ఉగడ్ వ్యవస్థ పనితీరు, నిర్వహణ, అభివృద్ధి అవసరాలపై అధికారులతో చర్చించి, ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్లు సందీప్, లోకేష్, సీఎంసీ ఇంజినీరింగ్ డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, జనార్దన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, కోడిచెర్ల రాములు, మల్లేష్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాలు పంపిణి

**శేరిలింగంపల్లి 21 జూన్ మన సాక్షి**



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి కి చెందిన హర్షవర్ధిని కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ ద్వారా మంజూరైన రూ.2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరు పత్రాలు,చెక్కులను ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అందచేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, లింగం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సినీ నిర్మాత, తెలంగాణ ఉద్యమనేత గొట్టిముక్కల పద్మారావు కన్నుమూత

**కూకట్ పల్లి, జూన్ 21(మన సాక్షి ):**



ప్రముఖ సినీ నిర్మాత, తెలంగాణ ఉద్యమ నాయకుడు, రాజకీయ నేత గొట్టిముక్కల పద్మారావు కన్నుమూశారు.వివేకానంద నగర్ లోని తన నివాసంలో ఆదివారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. పద్మారావు మృతితో రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. తెలంగాణ ఉద్యమంలో గొట్టిముక్కల పద్మారావు కీలక పాత్ర పోషించారు. ఆయన మృతిపట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు.

# మహిళలకు ఇంద్రమ్మ చీరల పంపిణీ

**సికింద్రాబాద్,జూన్ 21 మనసాక్షి:**



మహిళల సంక్షేమం,ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మాణికేశ్వర్ నగర్‌లో మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు 'ఇంద్రమ్మ' చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంఘం సభ్యుడు మోతే శోభన్ రెడ్డి, సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆదం సంతోష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు స్వయం ఉపాధి రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు సంక్షేమ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు,ఆర్థిక సహాయం, శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారిని స్వయం సమృద్ధి దిశగా నడిపిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సుమారు 7.10 లక్షల మంది మహిళలకు ఇంద్రమ్మ చీరలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.కార్యక్రమంలో సికింద్రాబాద్ డిసిసి ప్రధాన కార్యదర్శి గండికోట కుమార్,సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కె.ఎస్. శిల్పా చారి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి కోరిక తీర్చిన అల్లు అర్జున్

హైదరాబాద్, జూన్ 20.

స్టార్ హీరో అల్లు అర్జున్ లుకేమియాతో బాధపడుతున్న చిన్నారి శ్రద్ధ కోరికను తీర్చి మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. మేక్-ఎ-విష్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చిన్నారిని కలిసిన అల్లు అర్జున్, ఆమెతో కలిసి 'పుష్ప' సినిమాలోని పాపులర్ మూమెంట్స్‌ను రీక్రియేట్ చేశారు. ఈ హృదయాన్ని హత్తుకునే వీడియోను అల్లు అర్జున్ బృందం సామాజిక మాధ్యమాల్లో పంచుకోగా, అది ప్రస్తుతం వైరల్‌గా మారింది. వీడియోలో అల్లు అర్జున్ నవ్వుతూ "హాయ్ శ్రద్ధా.. ఎలా ఉన్నావ్?" అంటూ చిన్నారిని పలకరించారు. అనంతరం 'పుష్ప' సినిమాలోని ఐకానిక్ డైలాగ్ చెప్పాలని ప్రోత్సహించారు. ఇద్దరూ కలిసి పుష్ప సిగ్నేచర్ గడ్డం తడుముకునే స్టెప్ చేయగా, అల్లు అర్జున్ చప్పట్లు కొడుతూ "చాలా క్యూట్" అంటూ చిన్నారిని అభినందించారు. అనంతరం "నువ్వు పూర్తిగా కోలుకున్న తర్వాత హైదరాబాద్‌కు రావాలి" అని ఆమెకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా "పెద్దయ్యాక ఏమవ్వాలని అనుకుం టున్నావ్?" అని అల్లు అర్జున్ అడగగా, శ్రద్ధ "డాక్టర్ అవ్వాలి" అని బదులిచ్చింది. ఈ సంభాషణ నెటిజన్లను భావోద్వేగానికి గురి చేస్తోంది. ఇదిలా ఉంటే, అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న సైన్స్ ఫిక్షన్ ఎంటర్‌టైనర్ 'రాకా' చిత్ర షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి దీపికా పదుకొణె కీలక పాత్రలో నటిస్తున్నారు.





# రుక్మిణి వసంత్ డీప్‌ఫేక్ కేసులో ముగ్గురు అరెస్ట్

బెంగళూరు, జూన్ 20

కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు సంబంధించిన కృత్రిమ మేధతో తయారు చేసిన మార్ఫ్ చేసిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పంచుకున్నారనే ఆరోపణలపై బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. నటి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితులు కృత్రిమ మేధ సాధనాలను ఉపయోగించి అభ్యంతరకర దృశ్యాలను సృష్టించి వాటిని ఆన్‌లైన్‌లో ప్రచారం చేశారని గుర్తించారు. ఈ వ్యవహారంలో మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని మరింత లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం రుక్మిణి వసంత్‌కు సంబంధించిన బికినీ ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఆమె సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. అవి పూర్తిగా నకిలీవని, తన పరువుకు భంగం కలిగించే ఉద్దేశంతో తయారు చేసి ప్రచారం చేస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ దృశ్యాలు పూర్తిగా కృత్రిమంగా సృష్టించినవేనని, ప్రజలు వాటిని నమ్మవద్దని ఆమె స్పష్టం చేశారు. అలాగే ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నటి ఫిర్యాదు అనంతరం బెంగళూరు సైబర్ క్రైమ్ పోలీసులు కేసును వేగంగా ముందుకు తీసుకెళ్లారు. ప్రారంభ దశలో పలువురు సామాజిక మాధ్యమ ఖాతాలపై కేసు నమోదు చేసి, ఆ ఖాతాల వివరాల కోసం సంబంధిత వేదికలకు సమాచారం కోరారు.



# కొత్త కథతో ఆకట్టుకున్న 'దీవాన'

హైదరాబాద్, జూన్ 20

కొత్త నటీనటులతో తెరకెక్కిన ప్రేమకథా చిత్రం 'దీవాన' ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. గత రెండు నెలలుగా వినూత్న ప్రచారంతో ఆసక్తి రేకెత్తించిన ఈ చిత్రం, భావోద్వేగాలు, స్నేహం, కుటుంబ బంధాలు, ప్రేమ గొప్పతనాన్ని ఆవిష్కరిస్తూ ముందుకు సాగుతుంది. డిగ్రీ పూర్తి చేసినా ఉద్యోగం లేకుండా స్నేహితులతో సరదాగా తిరిగే మున్నా అనే యువకుడు అమూల్య అనే యువతిని ప్రేమిస్తాడు. అయితే ప్రభుత్వ ఉద్యోగం సాధించిన తర్వాతే తన ప్రేమను అంగీకరిస్తానని అమూల్య షరతు పెడుతుంది. ఆ తర్వాత మున్నా జీవితంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకున్నాయి? అతడు తన ప్రేమను గెలుచుకున్నాడా? అనే ప్రశ్నలకు సమాధానమే సినిమా కథ. దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి కొత్త కథను ఆసక్తికరంగా మలచడంలో విజయం సాధించారు. ముఖ్యంగా విరామానికి ముందు వచ్చే మలుపు, చివరి భాగంలోని భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. స్నేహం, తల్లిదండ్రుల ప్రేమ, నిజమైన ప్రేమ విలువను ఎక్కడా విసుగు కలగకుండా వినోదాత్మకంగా చెప్పడంలో దర్శకుడి ప్రతిభ కనిపిస్తుంది. మున్నా పాత్రలో హర్షిత్ రెడ్డి సహజమైన నటనతో మెప్పించాడు. సరదా సన్నివేశాలతో పాటు భావోద్వేగ సన్నివేశాల్లోనూ మంచి నటన కనబరిచాడు. అమూల్య పాత్రలో స్నేహ మణిమేగలై ఆకట్టుకుంది. మధ్యతరగతి తండ్రి పాత్రలో నటుడు నరేశ్ మరోసారి తన అనుభవాన్ని చూపించారు. మిగతా నటీనటులు కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు. కథ, కథనం ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవగా, నేపథ్య సంగీతం, ఛాయాగ్రహణం కూడా సినిమాకు బలాన్ని చేకూర్చాయి. ప్రచారం పరంగా మరింత బలంగా వెళ్లి ఉంటే ఈ చిత్రానికి మరింత ఆదరణ లభించే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.






# జూలై 3న 'నాగబంధం' విడుదల

హైదరాబాద్, జూన్ 20.

నటుడు విరాట్ కర్ణ, హీరోయిన్ నభా నటేష్ జంటగా నటిస్తున్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం' ట్రైలర్‌ను చిత్ర బృందం ఘనంగా విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పీసీఎక్స్ థియేటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రైలర్‌ను ఆవిష్కరించారు. అభిషేక్ పిక్చర్స్, ఎన్ఐకే స్టూడియోస్ పతాకాలపై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా కథ, కథనాన్ని అందించడంతో పాటు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ట్రైలర్‌లో కనిపించిన విజువల్ ఎఫెక్ట్స్, పురాతన ఆలయాల నేపథ్యం, గ్రాఫిక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తెలుగు సాంకేతిక నిపుణులే అన్ని విజువల్ ఎఫెక్ట్స్‌ను రూపొందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మన పురాతన విష్ణు ఆలయాలు, వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలు, సనాతన ధర్మం, చారిత్రక అంశాల నేపథ్యంలో ఈ చిత్రాన్ని మైథాలజీ అడ్వెంచర్‌గా తెరకెక్కించారు. ఈ చిత్రంలో విరాట్ కర్ణ మాస్ లుక్‌లో కనిపించనుండగా, చాలా రోజుల తర్వాత నభా నటేష్ ఓ పవర్‌ఫుల్ పాత్రలో మెరవనున్నారు. ఈ చిత్రంలో ఐశ్వర్యా మీనన్, జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ కీలక పాత్రలు పోషించారు. సంగీత దర్శకులు జునైద్ కుమార్, అబీ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు మరింత హైప్ తీసుకొచ్చింది. సినిమా విజువల్‌గా, సాంకేతికంగా ప్రేక్షకులకు థియేటర్లలో గ్రాండ్ అనుభూతిని అందిస్తుందని దర్శకుడు అభిషేక్ నామా తెలిపారు. మన పురాతన ఆలయాల వెనుక ఉన్న చరిత్రను తర్వాతి తరాలకు తెలియజేసే ప్రయత్నమే ఈ చిత్రమని హీరో విరాట్ కర్ణ చెప్పారు. 'నాగబంధం' చిత్రం జూలై 3న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సోషల్ మీడియాకు కయాదు లోహర్ విరామం

చెన్నై, జూన్ 20

ప్రముఖ నటి కయాదు లోహర్ సోషల్ మీడియాకు తాత్కాలికంగా విరామం ఇస్తున్నట్లు ప్రకటించారు. శరీరానికి విశ్రాంతి అవసరమైనట్టే మనసుకూ విశ్రాంతి అవసరమని పేర్కొంటూ, కొంతకాలం డిజిటల్ ప్రపంచానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు అభిమానులకు తెలిపారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా పంచుకున్న సందేశంలో కయాదు, "సోషల్ మీడియా నుంచి చిన్న అడుగు వెనక్కి వేస్తున్నాను. కొన్నిసార్లు మనం శరీరానికి ఇచ్చే విశ్రాంతి మనసుకూ అవసరం. కాస్త నెమ్మదిగా జీవిస్తూ, స్క్రీన్‌కు అవతల ఉన్న నిజమైన జీవితంతో, నాతో నేను మరింత సమయం గడపాలని అనుకుంటున్నాను" అని పేర్కొన్నారు. తనకు ఎప్పటికప్పుడు మద్దతుగా నిలిచిన అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన ఆమె, "మీ ప్రేమ, మీ సందేశాలు నాకు ఎంతో విలువైనవి. కొంతకాలం నేను ప్రత్యక్షంగా సోషల్ మీడియాలో కనిపించకపోయినా, ముఖ్యమైన అప్‌డేట్స్ ఏవైనా ఉంటే నా బృందం ఇదే ఖాతా ద్వారా పంచుకుంటుంది" అని వెల్లడించారు. అందరూ శాంతి, సంతోషం, దయతో ఉండాలని కోరుతూ, త్వరలో మళ్లీ కలుద్దామని పేర్కొన్నారు. ఇటీవలే తన తమ్ముడు ఉదయ్ పుట్టినరోజు సందర్భంగా కయాదు ఒక భావోద్వేగపూరిత పోస్ట్ చేశారు. "నువ్వు ఎంత పెద్దవాడైనా, నా దృష్టిలో ఎప్పటికీ చిన్నవాడివే. జీవితంలో ఏదైనా అయ్యే ముందు నేను మొదట అక్కనయ్యాను" అంటూ ఆమె రాసిన సందేశం అభిమానులను ఆకట్టుకుంది. తమ్ముడిపై తన ప్రేమను సరదాగా వ్యక్తం చేస్తూ, "నిన్ను తప్ప నా తమ్ముడిని ఎవరూ ఇబ్బంది పెట్టడానికి వీల్లేదు" అని కూడా పేర్కొన్నారు. సినిమాల విషయానికి వస్తే, కయాదు లోహర్ ప్రస్తుతం జీవీ ప్రకాశ్ కుమార్ సరసన 'ఇమ్మోర్టల్' అనే హారర్ థ్రిల్లర్‌లో నటిస్తున్నారు. మరియప్పన్ చిన్న దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో కయాదు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పటికే పూర్తయిందని ఇటీవల ప్రకటించారు. విడుదలైన టీజర్‌కు కూడా మంచి స్పందన లభించింది. ఈ చిత్రంలో జీవీ ప్రకాశ్, కయాదు లోహర్‌లతో పాటు టీఎం కార్తీక్, కుమార్ నటరాజన్, లొల్లు సభ మారన్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. అరుణ్‌కుమార్ ధనశేఖరన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నారు. హారర్, థ్రిల్లర్ అంశాలతో రూపొందుతున్న ఈ సినిమా కయాదు కెరీర్‌లో మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే కయాదు ఈ నిర్ణయం తీసుకోవడం అభిమానుల్లో చర్చకు దారితీసింది. అయితే వ్యక్తిగత ప్రశాంతత, మానసిక విశ్రాంతి కోసం ఆమె తీసుకున్న ఈ విరామాన్ని అభిమానులు గౌరవిస్తున్నారు. కొంత విరామం తర్వాత ఆమె మళ్లీ కొత్త ఉత్సాహంతో సోషల్ మీడియాలోకి వస్తారనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.No.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.